1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం | జనవరి 26, 2024 | www.navatelangana.com

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



గణతంత్ర దినోత్సవానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. శుక్రవారం ఉదయం 9 గంటలకు హన్మకొండ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎగురవేయనున్నారు. వరంగల్ జిల్లా కేంద్రంలో ఖిలా వరంగల్‌లోని ఖుష్‌మహల్ వద్ద వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జాతీయ పతాకాన్ని ఎగురవే యనున్నారు. జనగామ జిల్లాలో శివరామయ్య, ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, మహబూబాబాద్‌లో అద్వైత్ కుమార్, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భవేశ్‌మిశ్రా జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం జిల్లా అభివృద్ధి నివేదికను కలెక్టర్లు చదువనున్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు సర్టిఫికెట్‌లను అందచేయనున్నారు.

రాజ్‌భవన్‌లో తేనీటి విందుకు సర్పంచ్, ఎంపీడీవోకు ఆహ్వానం

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందర రాజన్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్ భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన తేనీటి విందుకు మండలంలోని మంగ్యతండా సర్పంచ్ నేతావత్ ఈర్యా నాయక్, ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్ లు ఆహ్వానం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేనీటి విందుకు ఆహ్వానం రావడం సంతోషకరమని, అమృత్ సరోవర్ నీటి కుంట నిర్మాణానికి కారణమైన గ్రామ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు సర్పంచ్, ఎంపీడీవో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను గురువారం ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్, మంగ్యాతండా సర్పంచ్ ఈర్య నాయక్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించగా కలెక్టర్ అభినందించారు. అనంతరం వారు కలెక్టర్‌తో మంగ్యా తండా గ్రామపంచాయతీ అభివృద్ధి గురించి ఆమెకు వివరించారు.

భర్త వేధింపులు తాళలేక భార్య ఆత్మహత్య

నవతెలంగాణ-చెన్నారావుపేట



మద్యానికి బానిసైన భర్త పెట్టే బాధలు భరించలేక పురుగుల మందుతాగి వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జల్లి గ్రామానికి చెందిన జరుపుల స్వరూప (45)ను భర్త ప్రవీణ్ నిత్యం కొట్టడంతోపాటు దూషిస్తూ వేధింపులకు పాల్పడేవాడన్నారు. భర్త పెడుతున్న బాధలను భరించలేక స్వరూప గతంలో రెండుసార్లు క్రిమి సంహారక మందుసేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ఈ క్రమంలో కుమారుడు వంశీ ఐదు నెలల క్రితం ప్రేమవివాహం చేసుకున్నాడు. దీంతోఈ విషయంపై స్వరూపను భర్త ప్రవీణ్ ఎందుకు బతుకుతున్నావే పురుగుల మందుతాగి చావు అని పలుమార్లు చితకబాదుతూ పరుశపదజాలంతో దూషణలకు దిగి మానసికంగా వేధించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన స్వరూప బుధవారం రాత్రి క్రిమిసంహారక మందుసేవించి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

స్పర్శ్ లెప్రసీ అవగాహన నిర్మూలనపై శిక్షణ

నవతెలంగాణ-మట్టెవాడ



తెలంగాణ రాష్ట్ర ప్రజా ఆరోగ్య కుటుంబ సంక్షేమ సంచాలకులు డాక్టర్ రవీందర్‌నాయక్ ఆదేశాల మేరకు డీఎంహెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు, అదనపు డీఎం హెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్‌రావు సూచన మేరకు పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల్లో పనిచే స్తున్న లెప్రసీ నోడల్ ఆఫీసర్స్ కు స్పర్శ్ లెప్రసీ అవగాహన నిర్మూలన పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గురువారం నిర్వహించారు. జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సందెల శ్రీనివాస్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కుష్టి వ్యాధి సోకేవిధానం, లక్షణాలు ఏమిటి, చికిత్స విధానం, చికిత్స తీసుకోకపోతే వచ్చే అంగవైకల్యం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. స్పర్శ్ లెప్రసీ అవగాహన పక్షోత్సవాలు జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు జిల్లాలో అంతట అవగాహన కల్పిస్తామని, శిక్షకులతో లేప్రసి గూర్చిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో ప్రసాద్, డి పి ఎంఓలు, గోపాల్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, కొమరయ్య, ప్రభాకర్, రవీందర్, బుచ్చి నరసయ్య, నోడల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-గీసుకొండ



మండలంలోని గంగాదేవిపల్లి గ్రామానికి చెందిన చల్ల ఎల్లమ్మ, సూర్యా తండాకు చెందిన అంగుత్ వుణా కొద్దిరోజుల క్రితం మృతి చెందగా కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్‌రెడ్డి మండల నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా రెండు కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, కూసం రమేష్, రాంబాబు, రాజు, నేల రాజు, చెంచు రాజయ్య, లింగంపల్లి మల్లేష్, గోపి, ఐలయ్య, చల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీకి చెందిన 100 ఎకరాల భూమిని హైకోర్టుకు నిర్మాణం కు ఇవ్వద్దంటూ ఆందోళన చేస్తున్న ఏబీవీపీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఝాన్సిని స్కూటీ పైనుండి వస్తూ వెంబడించి జుట్టు పట్టుకొని లాగి కింద పడేసిన మహిళా కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పర్వతగిరి మండల ఇన్చార్జి గారే జయరాజ్ గురువారం డిమాండ్ చేశారు. పత్రికల్లో, సోషల్ మీడియాలో వచ్చిన ఈ విషయంపై మాట్లాడుతూ జుట్టు పట్టుకొని లాగి పడేయడం ఎంటి అని ప్రశ్నించిన ఝాన్సి కి ఇట్లనే ఉంటది మరి అని దురుసుగా సమాధానం ఇచ్చిన ఆ మహిళా కానిస్టేబుల్ తీరును తప్పు పట్టారు . ఆందోళన చేస్తున్న వారి పట్ల ఇలాంటి అమానుష వైఖరి సరైనది కాదని ఆన్నారు. అదేవిధంగా వ్యవసాయ యూనివర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించే జీవోను రద్దు చేయాలని విద్యార్థులు చేస్తున్న ఆందోళన విషయంలో ప్రభుత్వం చొరవ చూపి త్వరగా పరిష్కరించాలని ఆయన కోరారు.


సీసీ కెమెరాల ఏర్పాటుకై విరాళాలు

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఖానాపురం గ్రామ ట్రాక్టర్ అసోసియేషన్ సంఘం వారు గురువారం 30 వేల రూపాయల చెక్కును అందజేసినట్లు ఎస్సై మాధవ్ గౌడ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కేసులు పరిష్కరించడంలో సిసి కెమెరాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమని అన్నారు. ట్రాక్టర్ అసోసియేషన్ వారు సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళాలు అందించడం సంతోషకర పరిణామం అని అన్నారు. మండల ప్రజలు సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, తక్కలపల్లి రమేష్, దేవినేని వేణుగోపాల్, రమేష్, బొడ పూలు, మచ్చిక అశోక్, నామాల రవి, గుగులోతు కిరణ్, గంగాపురం అనిల్, బిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి విజేతకు సన్మానం

నవతెలంగాణ-చెన్నారావుపేట



వీర్‌గాథా 3.0 కార్యక్రమంలో జాతీయ స్థాయి విన్నర్ గా నిలిచి, కేంద్రరక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చే మండల పరిధిలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి కాసాని కీర్తి ప్రసన్న న్యూఢిల్లీలో ఘన సన్మానంతో, రూ.10వేల నగదు బహుమతి , ప్రశంసా పత్రం అందుకుందని,హెచ్ఎం జయ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థి కాసాని కీర్తి ప్రసన్న మరియు గైడ్ టీచర్ కె.మాధవి పాల్గొన్నారు. జనవరి 26వ తేదీన జరిగే రిపబ్లిక్ డే పరేడ్ లో కూడా వీరు ఆహ్వానితులుగా పాల్గొననున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా కోటి 37లక్షల మంది విద్యార్థులు పాల్గొనగా వంద మందిని సెలెక్ట్ చేశారని అందులో తెలంగాణ నుండి ముగ్గురు విద్యార్థులు సెలెక్ట్ అవ్వగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి కీర్తి ప్రసన్న ఒక్కరే సెలెక్ట్ కావడానికి అప్లోడ్ చేయడంలో సహకరించిన జిల్లా రిసోర్స్ పర్సన్ పిన్నింటి బాలాజీ రావు, కవిత, ఆమంచ రవి కుమార్ లకు హెచ్ఎం అభినందనలు తెలిపారు.

ఓటింగ్‌శాతం పెంచేందుకు చైతన్య సదస్సులు : కలెక్టర్



- ఓటరు అవగాహన ర్యాలీని ప్రారంభించిన కమీషనర్
- సీనియర్ (సిటిజన్) ఓటర్లను సన్మానించిన కలెక్టర్
- ఓటరు ప్రతిజ్ఞ ఫ్లాష్ మాబ్ ల నిర్వహణ

నవతెలంగాణ-వరంగల్

ఓటింగ్ శాతం పెంచడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా పరిధిలోని ఐఎంఎ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై సీనియర్ సిటీజన్స్ ఓటర్లను శాలువా లతో సత్కరించి తొలిసారి ఓటు హక్కు వినియోగించుకొనున్న యువ ఓటర్లకు ఎపిక్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో 'ఓట్ ఫర్ స్యూర్' పేరుతో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఫలితంగా సుమారు 20వేల మంది యువఓటర్లు ఓటుహక్కు నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. జిల్లా లో సీనియర్ సిటీజన్స్ 13 వేల వరకు ఉన్నారని వారు కూడా తమ ఓటుహక్కును వినియోగించుకోవడం జరిగిందని, పిడబ్ల్యుడి ఓటర్లు 14 వేల వరకు ఉన్నారని, దరఖాస్తు చేసుకున్న 600 మంది వద్దులు, పిడబ్ల్యుడి ఓటర్ల కు ఇంటి వద్దనే ఓటువేసిలా హోంఓటింగ్ అవకాశం కల్పించామని, ఓట్ ఫర్ స్యూర్ అనే నినాదం ప్రజల్లోకి బలంగా వెళ్లిందని, తద్వారా ఓటింగ్ శాతం పెరిగిందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విపరీతంగా స్పందన లభించిందని, అందువల్ల గత అసెంబ్లీ ఎన్నికల్లో 78శాతం వరకు పోలింగ్‌నమోదు కావడం జరిగిందని, 362 మంది ట్రాన్స్ జెండర్‌లు ఓటర్లుగా ఉన్నారని, వరంగల్ (తూర్పు) నియోజక వర్గం లో ట్రాన్స్ జెండర్ లు ఎక్కువగా ఉన్నారని, ఇదే స్పూర్తి,ప్రేరణ తో ఇంట్లో ఉన్నవారు మాత్రమే కాకుండా,తమ చుట్టుపక్కల వారు, బంధువులను చైతన్య పరిచి ఓటింగ్‌లో పాల్గొనేలా ప్రోత్సహించి రానున్న ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో అధికారులు సమన్వయంతో పనిచేశారని కితాబిచ్చిన కలెక్టర్ రానున్న ఎన్నికల్లో ఇదేతరహా విధానాన్ని కొనసాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ యంగ్ ఓటర్లు 30-40 ఏళ్లపాటు తమ ఓటు ద్వారా సమర్థవంతమైన నాయకులను ఎన్నుకుంటారని, కేవలం వారు మాత్రమే ఓటు వేయడమే కాకుండా సమాజంలో ఉన్న ప్రతి వ్యక్తి ఓటు వేసేలా తమవంతు బాధ్యత గా తీసుకొంటు, స్వేచ్ఛాయుత వాతావరణం లో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. ఓటరు దినోత్సవం సందర్భం గా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ అందించిన సందేశాన్ని ప్రదర్శించి, కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది చే ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. వక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి,గత ఎన్నికల్లో ఓటరు చైతన్యంపై విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్,కమీషనర్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు జ్ఞాపికల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎంజీఎం కూడలిలో ఓటరు చైతన్యం పై విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన ఫ్లాష్ మాబ్ ఆకట్టుకుంది.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి

నవతెలంగాణ-మట్టెవాడ

ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెలో హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. పాత బీట్ బజార్ ప్రాంతానికి చెందిన ధర్మారంలోని హోల్‌సేల్ మార్కెట్ ప్రాంతంలో ఆల్‌హమాలీ కార్మికుల సమస్యలపై యాదగిరి శంకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎం.రామస్వామి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు కార్మిక లేబర్ కోడ్స్ కార్పొరేటు శక్తులకు యాజమానులకు అనుకూలంగా తెచ్చిందన్నారు. ఈ కోడ్స్ అమలైతేకార్మిక హక్కులు హరించిపోతాయని సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కూడా ఉండదన్నారు.

8 గంటల పని దినం కనీస వేతనం ఈఎస్ఐ పిఎఫ్ చట్టబద్ధమైన హక్కులు హమాలీ కార్మికులకు లేవన్నారు. యాజమాన్ల వద్ద కట్టు బానిసలుగా తక్కువ రేట్లతో పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రామస్వామి అన్నారు. హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని 55 ఏళ్లవయసు పైబడిన వారికి ప్రభుత్వం నుండి పెన్షన్, ప్రమాద బీమా, తదితర సంక్షేమ పథకాలు వర్తించం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 జరుగు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా హోల్‌సేల్ మార్కెట్ హమాలీ కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటారన్నారు.

ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు అడుప యాదగిరి, రాజారపు శంకర్, సాయిలు, శ్రీను యాకయ్య,నాని సదానందం, పిట్ట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ ఆసుపత్రిలో దారుణం

- కాలు విరిగిందని వస్తే వృద్ధురాలిని కాటికి పంపిన వైనం
- అనర్హులతో వైద్యం మృతి అనిబంధువుల ఆందోళన
- బాధితులకు న్యాయం చేయాలని సీపీఎం శ్రేణుల ధర్నా





నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ నగరంలో రామ్ లక్ష్మణ్ టాకీస్ కు ఎదురుగా ఉన్న బాలాజీ ఆసుపత్రిలో దారుణం చోటుచేసుకుంది. కాలుజారి పడడంతో కాలు విరిగిన వద్దురాలు చికిత్సకోసం అని వస్తే ఏకంగా కాటికే పంపిన వైనం గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. బాలాజీ హాస్పిటల్‌లో అనర్హులతో వైద్యం చేయిస్తూ అశ్రద్ధ కారణంగా ఇంటికి పెద్దమనిషిగా ఉన్న పెద్దావిడ మరణించిందని ఆరోపిస్తూ మృతురాలి బంధువులు ఆసుత్రి ముందు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. పేద దళిత వర్గానికి చెందిన వృద్ధురాలి మరణానికి కారకులైన ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం ఒక ప్రాణాన్ని బలి తీసుకోవడంతో వద్దురాలి కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులతో కలిసి సిపిఎం పార్టీ శ్రేణులు ఆసుపత్రి ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. పరిస్థితి చేయి దాటడంతో మట్టెవాడ పోలీసులు రంగంలోకి దిగారు. వివరాల్లోకి వెళ్తే సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం ముత్తయ్య గ్రామానికి చెందిన రాపాక భద్రమ్మ అనే వద్దురాలు ఈనెల 20న ఇంట్లో కాలుజారి కింద పడడంతో వరంగల్ నగరంలోని ఆమె బంధువులు బాలాజీ ఆసుపత్రికి చికిత్సనిమిత్తం తీసుకొచ్చారు. వెంటనే ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ సుధీర్ కుమార్ ఆమెను పరిశీలించి తుంటి విరిగిందని నిర్ధారించారు. ఆ తర్వాత అన్ని పరీక్షలు చేసి అన్ని సక్రమంగా ఉన్నాయని నిర్ధారించుకొని శస్త్ర చికిత్స కోసం ఆరోగ్యశ్రీలో పెట్టిట్రస్టు నుండి సమ్మతి రావడంతో ఈనెల 22న 20 భాగానికి శస్త్ర చికిత్స నిర్వహించారు. శత్రు చికిత్స అనంతరం వృద్ధురాలు నొప్పి భరించలేక గట్టిగా అరుస్తుండడంతో చేతులను కాళ్ళను మంచానికి కట్టి ఒక ఖైదీని బంధించి ఆస్పత్రిలో పనిచేసే వారికి ఇబ్బందికరంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వృద్ధురాలికి మత్తు మందు ఇంజక్షన్ ఇవ్వడంతో వృద్ధురాలు కోమాలోకి వెళ్లిందని బంధువులు ఆరోపించారు. స్పృహలోకి ఎప్పుడు వస్తుందని బంధువులు అడుగుతున్న నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ బంధువులని ఐసీయూలోకి పోనివ్వకుండా అడ్డుకుంటూ, మాట్లాడుతుందని ఒకసారి 24గంటలు గడవాలని మరోసారి పొంతన లేని సమాధానాలు ఇస్తూ రోజులు గడుపుతుండడంతో మూడు రోజులైనా ఏ విషయము చెప్పక పోవడంతో డాక్టర్లను బంధువులు నిలదీశారు. మరొక ఇంజక్షన్ వేస్తే కోలుకుంటుందనిచెప్పి ఇంజక్షన్ ఇచ్చామని బంధువులకు చెప్పిన సిబ్బంది గురువారం తెల్లవారుజామున 4గంటలకు బంధువులతో ఆమె చనిపోయింది మీరు బాడీని తీసుకువెళ్లండి అనడంతో బంధువులందరూ ఆసుపత్రి ముందు గొడవకు దిగారు.

అర్హత లేని వారితో వైద్యం : రోగి బంధువులు

డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే మనిషి ప్రాణం తీశారని సాధారణ ప్రజలకు ఇక్కడికి వస్తే ఏం న్యాయం చేస్తారని నిలదీశారు. అడ్డగోలుగా పైసలు దండుకుంటూ మెరుగైన వైద్య చికిత్స చేయడం లేదంటూ బంధువులు వాపోయారు.డ్యూటీ డాక్టర్ లేకుండానే అర్హత సర్టిఫికెట్స్ లేనటువంటి ఇంటర్మీడియట్ చదువుతున్నటువంటి వాళ్లతో రాత్రి ఇంజక్షన్ వేయించారనీ బంధువులు ఆరోపించారు. ఆరోగ్యశ్రీ ఉన్నా కూడా డబ్బులు కడితేనే అడ్మిట్ చేసుకుంటామని చెప్పి ఆరోగ్యశ్రీ ఉన్నా సరే డిపాజిట్ల పేరుతో పెద్ద ఎత్తున పైసలు దండుకుంటూ ఉన్నారనీ ముందు డిపాజిట్ చేసుకున్నాకే ఆసుపత్రిలోని కి తీసుకున్నారని అదేవిధంగా ఆపరేషన్ చేసే ముందు ఇవ్వాల్సిన మోతాదు కంటే ఎక్కువ మోతాదులో మత్తు మందు ఇచ్చి ప్రజల ప్రాణాలు తీస్తున్న బాలాజీ హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తమ కుటుంబానికి జరిగినట్లుగా మరొకరికి జరగకూడదని న్యాయం చేయాలని కోరారు.

అదేవిధంగా ఎటువంటి సర్టిఫికెట్స్ అర్హత లేనటువంటి నర్సులు పైన చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ ఆంధ్రబాలిక జూనియర్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులను తీసుకువచ్చి వారితో ఇంజక్షన్స్ వేయిస్తున్నారనీ కావున డిఎంహెచ్ఓ వెంటనే స్పందించి హాస్పటల్‌ను సీజ్ చేయాలని అదే విధంగా మృతురాలి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

బాలాజీ ఆసుపత్రిని మూసివేయలి : సిపిఎం

పేద ప్రజలు డబ్బులు లేక ఆరోగ్య శ్రీ కింద ప్రైవేటు ఆసుపత్రులకు వస్తే ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం ఆరోగ్యశ్రీలో డబ్బులు తీసుకుంటూ పేదల దగ్గర డిపాజిట్ల రూపంలో అదనంగా దండుకుంటుందని బాలాజీ ఆసుపత్రి పై ఈ ఆరోపణలు కొత్తేమి కాదని మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడుకోవడం ఆస్పత్రిలో సర్వసాధారణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు అన్నారు. ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులతో నర్సింగ్ చేసినట్లుగా చూపిస్తూ తక్కువ జీతం ఇస్తూ ఆసుపత్రిని నడుపుతున్నాడని, నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం ఆస్పత్రిలో పరిపాటిగా ఉందని అనర్వత అశ్రద్ధ కారణంగా ఒక నిండు ప్రాణం పోయిందని ఆసుపత్రిపై డిఎంహెచ్వో చర్యలు తీసుకొని ఆసుపత్రిని మూసివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆయనతోపాటు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి, పార్టీ కార్యకర్తలు ప్రశాంత్, చరణ్ వలి, నవీన్, సాయికుమార్, దీవ ,వినోద, మంజుల, ఉదయ్ శ్రీ, అలివేలు, రజిని, సరిత, తదితరులు పాల్గొన్నారు.

మాధవ రావు మృతి పట్ల సంతాపం

పర్వతగిరి : మండలంలోని చింత నెక్కొండకు చెందిన ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి పల్లెపాటి మాధవరావు గురువారం మృతి చెం దగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిలర్ గటిక మల్లయ్య సందర్శించి మాధవ రావు మృత దేహానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలిఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-సంగెం



లోహితలో ఇటీవల మతి చెందిన దొమ్మటి యాకాంబ్రం గౌడ్ కుటుం బ సభ్యులకు కౌండిన్య పరపతి సంఘం తరపున మంగళవారం రూ.10 వేల ఆర్థిక సహాయం సంఘం మండల ప్రతినిధి దొమ్మటి సంపత్ గౌడ్, చెరుకు యాదగిరి గౌడ్, దొమ్మటి దర్శనం గౌడ్‌లు అందించారు.

మాదిగలు మేల్కోవాలి

- మాస్ వ్యవస్థాపకులు మిద్దె పాక రవీందర్

నవతెలంగాణ-వరంగల్



తరతరాలుగా మాదిగలు అన్నిరంగాల్లో అణి చివేతబడుతున్నారని. ఇప్పటికైనా మేలుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని. మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మిద్దెపాక రవీందర్ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని రాష్ట్ర వైద్య ఆ రోగ్యశాఖ మంత్రి దామోదర రాజానరసింహను కలిసి వచ్చేనెల 7న హైదరాబాదులోని రవీంద్రభారతిలో పార్టీలకతీతంగా సంఘం ఆధ్వర్యంలో ఏ ర్పాటుచేసిన మాదిగ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ మాదిగ ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై మాది గలపై జరుగుతున్న అనేక దాడులపై చర్చించి భవిష్యత్తు నిర్ణయం కోసం అందరం కలిసికట్టుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ధర్మారపు శ్రీనివాస్, సూరారపు నిరంజన్, వశపాక నరసింహ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పుష్‌పుల్ ఢీకొని గ్యాంగ్‌మెన్ మృతి

నవతెలంగాణ-మట్టెవాడ



విధి నిర్వహణలో ట్రాక్ తనిఖీ చేస్తున్న గ్యాంగ్‌మెన్‌ను పుష్‌పుల్ రైలు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన గురువారం వరంగల్ రైల్వేస్టే షన్ పరిధిలో జరిగింది. గీసుగొండ మండలంలోని కోనాయిమాకుల గ్రామానికి చెందిన వల్లెపు రాజు (38) అనే రైల్వే కీ మెన్ విధుల్లో భాగంగా గురువారం కేఎం నెం.**382/0** నుండ **385/11** వరకు మూడవ లైన్ ట్రాక్ చెకింగ్, ట్రాక్ పెట్రోలింగ్ చేస్తూ వెళుండగా 3 వ లైన్ ట్రాక్ నందు వచ్చిన పుష్పుల్ ట్రైన్ ప్రమాదవశాత్తు ఢీకొనడం వల్ల తల పగిలి, ఎడమ కాలు విరిగి ఇతర శరీర భాగాలకు రక్త గాయాలై 3వ లైన్ ట్రాక్ కు- అప్ లైన్ ట్రాక్ కు మధ్యన పడి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు రాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని ఆయన సతీమణి కవితకు అప్పగించినట్లు ఐఓ ఐలయ్య తెలిపారు.

ఎస్సార్ లో ఘనంగా రెమిడీ రోజు స్పార్కిల్ వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని ఎస్సార్ విశ్వవిద్యాలయంలో రెండవ రోజు గురువారం స్పార్కిల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలుసాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా ట్రెజర్‌హంట్, రాంప్‌వాక్, లైవ్‌బ్యాండ్, నత్య ప్రదర్శన, వంటల పోటీలు వంటి కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రోగ్రామ్ కన్వీనర్ లెఫ్టినెంట్ రాజేశ్వరరావు అధ్వర్యంలో రోబో వార్స్, కోడ్ ఎర్రర్ వంటి సాంకేతిక విభాగాల్లోనూ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దీపక్ గార్గ్, రిజిస్ట్రార్ డాక్టర్ అర్చన రెడ్డి, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ ఎవివి.సుధాకర్, ప్రోగ్రామ్ కొకన్వీనర్లు వినూత్న, శ్రీకర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేసి అభినందించారు.

ఆదర్శ డివిజన్‌గా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హన్మకొండ 7వ డివిజన్ కంచరకుంటలో రూ.65 లక్షల నిధులతో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్‌లు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ అభివద్ధి ఏకైక లక్ష్యమని అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో అభివద్ధి కార్యక్రమాలకు సంబంధించి అధికా రులకు విన్నవించినా దాటవేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కార్పొరేషన్ కు నిధులు సమకూర్చి వార్డులు డివిజన్లో అభివద్ధికి ప్రజా ప్రతినిధులు తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్ ఖాన్, ఎంపి ఆనంద్, బొజ్జ సమ్మయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, మంద రాకేశ్, నాగ సోమేశ్వర్ రావు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 9గంటల నుండి ప్రత్యేక సదరమ్ క్యాంపుల స్లాట్ బుకింగ్

నవతెలంగాణ-సుబేదారి



నేటి ఉదయం9గంటలకు ప్రత్యేక సదరమ్ క్యాంపుల స్లాట్ బుకింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆకవరం శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లాలోని కొత్త రీ-అస్సెస్సమెంట్ (సర్టిఫికేట్ గడువు ముగిసినవారు) దివ్యాంగులకు ప్రత్యేక సదరమ్ క్యాంపులు ప్రాంతీయ నేత్ర వైద్య శాల, ఆర్ఈహెచ్, వరంగల్ మెడికల్ బోర్డు, గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్, ఉర్సు కరీమాబాద్ మెడికల్ బోర్డుల ద్వారా మూడురోజులు నిర్వహించబడతాయన్నారు. కంటి చూపు కోల్పోయిన దివ్యాంగులు ప్రాంతీయ నేత్ర వైద్యశాల, వరంగల్ మెడికల్ బోర్డునందు ఫిబ్రవరి 1 నుండి 3వ తేదీ వరకు నిర్వహించు క్యాంపునకు సంబంధించి మీసేవా స్లాట్ బుక్ చేసుకొనుటకు నేడు అనగా 26న ఉదయం 9 గంటలకు స్లాట్లు విడుదల చేయబడతాయని స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులు తమకు కేటాయించబడిన తేదీల్లో మాత్రమే ప్రాంతీయ నేత్ర వైద్యశాల వరంగల్‌లో వైద్య పరీక్షలకు హాజరు కావాలన్నారు. శారీరక, వినికిడి, మానసిక వికలత్వం కలిగిన దివ్యాంగులు మీ సేవా ద్వారా గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్, ఉర్సు కరీమాబాద్ మెడికల్ బోర్డువారు హనుమకొండ కొత్త బస్టాండు ప్రక్కన గల ఇండోర్ స్టేడియంనందు ఫిబ్రవరి 5 నుండి 7 ఫిబ్రవరి వరకు మూడు రోజులు నిర్వహించే క్యాంపుకు నేడు ఉదయం 9 గంటలకు స్లాట్లు విడుదల చేయబడును. స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులు తమ కు కేటాయించబడిన తేదీలలో,కేటాయించిన స్థలాల్లో హాజరు కావాలని కోరారు. మీ సేవాలో స్లాట్ బుక్ చేసుకొనుటకు ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటో, వికలత్వమునకు సంబంధిత మెడికల్ రిపోర్టులు (ఎక్స్ రే) చూపించి స్లాట్ బుక్ చేసుకొని స్లాట్ బుక్ అయిన తేదీల్లో పైన చూపిన ప్రదేశాలలో మాత్రమె హాజరు అయ్యి ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకోవాలని,సదరమ్ క్యాంపునకు ఇదివరకు హాజరై అనర్హులుగా సర్టిఫికేటు పొందినవారు ఈ క్యాంపు నందు హాజరు కాకూడదని డీఆర్‌డీఓ ఆకవరం శ్రీనివాస్ కుమార్ కోరారు.

ఆర్ట్స్ కళాశాల సెమిస్టర్ ఫలితాలు విడుదల



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ బీకాం ,బీఎస్సీ చదువుతున్న విద్యార్థులకు గత నెలలో నిర్వహించిన మొదటి, మూడవ, ఐదవ(1,3,5) సెమిస్టర్ పరీక్షల ఫలితాలను గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య, కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి ఫలితాలను విడుదల చేశారు. ఇందులో బీఏ, బీకాం, బీఎస్సీ , బిఏ ఆనర్స్, బ్యాచిలర్ ఆఫ్ వోకేషనల్ మొదటి సెమి స్టర్‌లో పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 1220,పరీక్షకు హాజరైన విద్యార్థులు 1172, పరీక్ష పాసైన విద్యార్థులు (464) ,39.59 శాతం పాస్ అయినారు. మూడవ సెమిస్టర్ బీఏ ,బీకాం, బీఎస్సీ, బిఏ ఆనర్స్, బ్యాచిలర్ ఆఫ్ వోకేషనల్, పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు1050 , పరీక్షకు హాజరైన విద్యార్థులు1006 , పరీక్ష పాసైన విద్యార్థులు423, (42.05),శాతం పాస్ అయినారు. ఐదవ సెమిస్టర్ లో బీఏ ,బీకాం ,బీఎస్సీ, పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 820, పరీక్షకు హాజరైన విద్యార్థులు780, పాసైన విద్యార్థులు 492, శాతం (63.08) శాతం ఉత్తీర్ణత సాధించారు.

ఈ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు ఫిబ్రవరి 12వ తేదీ వరకు రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు, కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజు, సహాయక రిజిస్టర్ సరళదేవి, పరీక్షలు విభాగం అధికారులు డాక్టర్ గిరిప్రసాద్, కళాశాల పిఆర్ఓ డాక్టర్ ఆదిరెడ్డి, అన్ని విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆరూరి పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు



మండలం రెడ్డిపాలెంకు చెందిన బీఅర్ఎస్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే అరూరిరమేష్ గురువారం వారి అంతిమ యాత్రలో పాల్గొని పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రాం నగర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు ఆకులపల్లి వినోద-యాకయ్య కుమారుడు మధుకర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని, పంథినికి చెందిన పేరాల రత్నాకర్ రావు, మంద కరుణలు మృతి చెందగా వారి కుటుంబాలను అరూరి పరామర్శించారు.

జర్నలిస్ట్ కుటుంబానికి ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పత్తిపాక గ్రామానికి చెం దిన జర్నలిస్ట్ కాలేశ్వరం నరసయ్య తల్లి ఉప్పల మ్మ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందగా గురువా రం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సందర్శించి ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. నరసింహులపల్లి ఉపసర్పంచ్ గోనే నాగరాజు తండ్రి చిన్న కొమురయ్య ఇటీవల మరణించగా ఎంపీపీ సందర్శించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ ఎంపీపీ రామ్‌శెట్టి లతా లక్ష్మారెడ్డి, పరకాల ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ రేణిగుంట్ల సదయ్య, సర్పంచు చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ఉప సర్పంచ్ లు దైనంపల్లి సుమన్, సరోజన మల్లయ్య, రిటైర్డ్ టీచర్ బలిజె నర్సింహారాములు, గ్రామ శాఖ అధ్యక్షులు పసుల ప్రవీణ్, చిలుకయ్య, నాయకులు త్రిపురాల శ్రీనివాస్, మోహన్, కరణ్ బాబు పాల్గొన్నారు.

ఓటుతోనే ప్రజాస్వామ్యం మనుగడ : కలెక్టర్ సిక్తాపట్నాయక్

- కలెక్టరేట్‌లో ఘనంగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం



నవతెలంగాణ-సుబేదారి

ఘనంగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఓటుతోనే ప్రజాస్వామ్య మనుగడ ఆధారపడి ఉంటుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఓటు, ఓటు ప్రాముఖ్యతను తెలిపేవీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ప్రతి ఎన్నికల్లో తాము తప్పకుండా ఓటును వేస్తామని విద్యార్థులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఓటుఅనేది ఎంతో ప్రాముఖ్యమైనదని, హక్కు అయిన ఓటును కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో తప్పకుండా ఓటువేయాలన్నారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఓటు లేనివారు, 18 ఏళ్లు నిండిన విద్యార్థులు సహా ప్రతి ఒక్కరూ ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ఓటింగ్‌శాతంపెరగాలన్నారు. సమన్వయంతో విజయవంతానికి కృషి చేయాలన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో జిల్లాలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఓటింగ్ శాతం తగ్గిందని అన్నారు. ఏయే పోలింగ్ కేంద్రాల్లో ఎందుకు పోలింగ్ శాతం తగ్గిందనే కారణాలను విశ్లేషిస్తున్నట్లు తెలిపారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా ఓటరుకార్డుతో ఆధార్ కార్డును అనుసంధానం చేసే ప్రక్రియ 65 శాతం పూర్తయిందని అన్నారు.

జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలను కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. స్వీప్ కార్యక్రమాలలో భాగంగా బుధవారం నిర్వహించిన వాల్ పెయింటింగ్ పోటీల్లో పలువురు విద్యార్థులు వేసిన చిత్రాలలో ఉత్తమంగా నిలిచిన చిత్రాలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (జి) విద్యార్థునులు డి.మహతి, సిహెచ్.శ్రీజ, ఎన్.సౌందర్య, ఎ.సుస్మిత బందం రూ.10 వేలు, ద్వితీయ బహుమతి కిట్స్ కళాశాల విద్యార్థులు ఎం.హర్షిత, సిహెచ్. బ్రాహ్మణి, త్రిదశ్రీ బృందం నాలుగు వేల రూపాయలను, అదేవిధంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు ఆర్.చిత్రబాను, ఎం.అక్షయ, టి శ్రావణి, డి.శ్రావణ్, కే.మయూరి, హిమద్విత బందం రూ.4 వేల నగదు, తతీయ బహుమతి ప్రభుత్వ పాలిటెక్నిక్ (బాలికల)కళాశాల విద్యార్థులువనపర్తి అచల, జి.పావని రూ.2500 లు, ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కళాశాల విద్యార్థులు ఎ.శ్రావ్య, జె.అఖిలరాణిలకు రూ.2500ల నగదు, ప్రశంసా పత్రాలను కలెక్టర్, అదనపు కలెక్టర్లు అందజేశారు. ఈ సందర్భంగా బహుమతులు అందుకున్న విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.

సీనియర్ ఓటర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని సిగ్నేచర్ క్యాంపెయిన్ ను నిర్వహించగా కలెక్టర్, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అధికారులు, విద్యార్థులు, తదితరులు సంతకాలు చేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వైవీ.గణేష్, ఆర్డీఓ రమేష్, డిఆర్డిఓ ఆకవరం శ్రీనివాస్ కుమార్, డీఈవో అబ్దుల్ హై, ఈవీ.శ్రీనివాసరావు, రావు అమరేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్యాంసుందర్, రంజిత్, లక్ష్మణ్, నేహాల్, ప్రవీణ్, మణి, తదితరులు పాల్గొన్నారు.

పేదల గుడిసెలు దగ్ధం చేసిన నిందితులను శిక్షించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-కాజీపేట

న్యూశాయంపేట కందులబండ వద్ద నిరుపేదల వేసుకున్న గుడిసెలను దగ్ధం చేసిన నిందితులను కఠినంగా శిక్షించి బాధిత గుడిసెవాసులకు పట్టాలిచ్చి పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎం.చుక్కయ్య డిమాండ్ చేశారు. గురువారం కాజీపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గుడిసెవాసులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చుక్కయ్య మాట్లాడు తూ న్యూ శాయంపేట కందులబండ ప్రాంతంలోని సర్వేనెంబర్ 579, 599లోగల ప్రభుత్వ భూమిలో, భూమి లేనటువంటి నిరుపేదలు సీపీఎం కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని గత సంవత్సర కాలంగా నివాసం ఉంటున్నారని అట్టి గుడిసెలను కొంత మంది వ్యక్తులు దగ్ధం చేశారని నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించి, గుడిసెవాసులకు పట్టాలిచ్చి పక్కా గృహాలు నిర్మించాలన్నారు.

గత సంవత్సర కాలం నుండి అనేక కష్టాలను ఓర్చుకొని గుడిసెలు వేసుకుని నివాసముంటున్న పేదల గుడిసెల్ని మూడు దఫాలుగా ప్రభుత్వ అధికారులు తొలగించగా 2023 డిసెంబర్ 30న రాత్రి గుర్తుతెలియని దుండగులు దగ్ధం చేయడంతో పేదల నిత్యావసర సరుకులు, సామాగ్రి, వేసుకున్న గుడిసెలు మొత్తం కాలిపోయి ఆర్థికంగా నష్టపోయి నిలువ నీడలేకుండా పోయారన్నారు. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని పోలీస్ స్టేషన్‌లో, తహశీల్దార్ కార్యాలయంలో పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, అట్టిభూమిపై కొందరు భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా భూమి ఆక్రయించిసొంతం చేసుకోవాలని చూస్తున్నారని, అట్టి వారిని గుర్తించి చట్టపరంగా శిక్షించాలన్నారు. భూమి కబ్జాకు గురికాకుండా హద్దులు నిర్ణయించాలని కోరారు. అట్టి భూమి కార్మిక భవనం, షాదీఖానా, పార్క్, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు కొంత కేటాయించారని కొంతమంది గుడిసె వాసుల వద్దకు వచ్చి దౌర్జన్యపూరితంగా గొడవలు చేస్తున్నారని మత, ప్రైవేట్ సంస్థలకు ప్రభుత్వ భూమి కేటాయించవద్దని గత సంవత్సరం సుప్రీంకోర్టు తీర్పు చెప్పినా పాలకులు, ప్రభుత్వ అధికారులు కోర్టు తీర్పును పట్టించుకోకుండా వివిధ సంస్థలకు భూమిని కేటాయిస్తున్నారన్నారు.

ప్రభుత్వ భూమిని పార్కులకు, నగర సుందరీకరణకు కేటాయించకుండా పేద ప్రజలకు పట్టాలిచ్చి పక్కగృహాలు నిర్మించాలనీ, లేనిపక్షంలో సిపిఎం కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, దండు మొగిలి, ప్రభాకర్, శిరీష, విమల, లలిత, రేణుక, జ్యోతి, లక్ష్మి, రమ గుడిసెవాసులు పాల్గొన్నారు.

గొల్ల కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి



నవతెలంగాణ-కాజీపేట

గొల్ల కురుమలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ అన్నారు, కాజీపేట గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ జక్కుల రవీందర్ హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ గొల్ల కురుమ వత్తిలో చదువుకున్న యువతీ యువకులకు 70శాతం సబ్సిడీతో గొర్ల ఫామ్స్ కేటాయించాలని, 50ఏళ్లు దాటిన గొల్ల కురుమలకు ప్రతినెల రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని, చనిపోయిన గొర్లు మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ, ప్రమాదవశాత్త చనిపోయిన గొర్ల కాపరులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న పశువైద్య పోస్టులను భర్తీ చేసి గొర్ల పంపిణీ పథకాన్ని నగదు బదిలీ ద్వారా ప్రారంభించి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి ఉప్పెనపల్లి నాగేశ్వర రావు, మండల కార్యదర్శి దాసరి శ్రీకాంత్, జక్కుల మల్లేశం, జయవర్ధన్, పంకర్ల కుమారస్వామి, వినయ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గొర్ల కాపరుల సమస్యలు పరిష్కరించాలి

ధర్మసాగర్ : గొల్ల కాపర్ల సమస్యలు పరిష్కరించాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శాత బోయిన రమేష్, కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సంగం మండల అధ్యక్షులు తొట్లె భీమన్న అధ్యక్షతన యాదవ కమ్యూనిటీ హాల్లో మేకల పెంపకం దారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సమావేశంలో రమేష్,లింగయ్యలు మాట్లాడుతూ గొర్రెలు, మేకల గొర్రె మేకల సహకార సంఘాలకు గుర్తింపు కార్డుతో సంబంధం లేకుండా గతంలో పశుసంవర్ధక శాఖ అధికారులతో ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మేకల సాంబరాజు, కాసాని పరుశురాములు, కార్యదర్శి మామిడి కుమార్, దాసరి చేరాలు, గంటే సాంబరాజు, మాదం కుమార్, మండల బాబు, శివులు, దాసరి కోటేశ్వర్, రాజయ్య, కట్టయ్య, కుమార్ పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయలను కొనసాగించాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ంచించిన రాజ్యాంగం విశిష్టతను చాటుతూ గురువారం ములుగు రోడ్డు పూలే విగ్రహం నుండి హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వరకు కుల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ సద్భావన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఉమ్మడి జిల్లా రిజిస్టర్ హరికోట్ల రవి మాట్లాడుతూ సంక్లిష్ట పరిస్థితుల్లో భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఈ దేశానికి దిశా నిర్దేశం లేదని మన దేశానికి ఏ విధమైన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయాలని దఢ సంకల్పంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశానికి తాను రచించిన రాజ్యాంగాన్ని నాటి నుండి నేటి వరకు అనుసరిస్తూ కొనసాగుతుండడం అంబేద్క ర్ మేధావితనం, త్యాగం అని కొనియాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయ పరిణామాల దృష్ట్యా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసింది ఒక వర్గానికే సమకూర్చారనే భావన సరికాదని తెలిపారు. మన దేశంలో రాజ్యాంగంలో పొందుపరిచిన వ్యవస్థలన్నీ న్యాయవ్యవస్థ, శాసన వ్యవస్థ, కార్మిక వ్యవస్థ పకడ్బందీగా అమలు చేస్తున్నారంటే దానికి కారణం అంబేద్కర్ కషి త్యాగ ఫలితమే అని తెలిపారు.

అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఆయనను ప్రపంచ దేశాలు విశ్వ మానవుడిగా గుర్తిస్తున్నాయన్నారు. భారతీయుడిగా ప్రతి ఒక్కరూ గౌరవించి రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను అనుసరించి అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ ని అనుసరించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, జాతీయ ఉపాధ్యక్షుడు మన్నే బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన ఫార్మసీ కళాశాల డీన్ ప్రొఫెసర్ సమ్మయ్య

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మాదిగ చెమ్మర్స్ అండ్ ఇంటలెక్చువల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆచార్య మురళీ ధర్శన్ అధ్యక్షతన హోటల్ తాజ్ డెక్కన్ బంజర హిల్స్ హైదరాబాదులో ఆత్మీయ సమ్మేళనం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలను ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య కలి సి పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కమలాకర్, డాక్టర్ నరేందర్, డాక్టర్ త్రివేణి, డాక్టర్ రాజమోహన్, డాక్టర్ దీపా, డాక్టర్ శ్రీదేవి, ప్రొఫెసర్ మాలవి, ప్రొఫెసర్ లావణ్య, అంజలి డాక్టర్ వేణు డాక్టర్ కొమురయ్య, డాక్టర్ మోహన్ రావు, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ విజయ్ డాక్టర్ అన్వేషిని, డాక్టర్ మోహన్ రావు డాక్టర్ బొంగు రమేష్ డాక్టర్ కవి రమేష్ డాక్టర్ సీమ శ్రీనివాసఆచార్యరామచంద్రం, ప్రొఫెసర్ రాజకుమార్, ప్రొఫెసర్ కనక రత్నం, ఆచార్య దయాకర్‌లు పాల్గొన్నారు.

వాహనచోదకులు హెల్మెట్ ధరించాలి : ఎస్సై

నవతెలంగాణ-దామెర



ద్విచక్ర వాహనదారులు అందరూ విధిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్ఐ కొంక అశోక్ అన్నారు. గురువారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్4ఎస్ సెక్యూరిటీ ఏజెన్సీ ఎండి బి రంజిత్ కుమార్ సౌజన్యంతో గ్రామపంచాయతీ సిబ్బందికి హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెల్మెట్లను ధరించకపోవడంతో రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని తమ ఇంటి వద్ద భార్యా పిల్లలు తమకోసం వేచి చూస్తారని గుర్తుంచుకోవాలని అన్నారు. తమ కోసం కాకపోయినా కుటుంబం కోసమైనా హెల్మెట్ తప్పనిసరి ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్4ఎస్ సెక్యూరిటీ ఏజెన్సీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రసాయనశాస్త్రంలో బోడ సునీతకు డాక్టరేట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



చైతన్య డీమ్డటుబి యూనివర్సిటీలో రసాయన శాస్త్ర విభాగంలో 'డిజైన్ అండ్ సింథసిస్ ఆఫ్‌సమ్‌న్యూ ఇండోల్ డెరివేటివ్స్ యాస్ యాంటి కాన్సర్ ఏజెంట్స్' అనే అంశంపై రిజిస్ట్రార్ ఆచార్య రవీందర్ పర్యవేక్షణలో సునీత బోడ పరిశోధన చేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన బోడ సునీత మాట్లాడుతూ ఒక గిరిజన మహిళగా నేను ఉన్నత చదువులు చదివి డాక్టరే పట్టా సాధించడం నాకు ఆనందంగా ఉంది. ఎమ్మెస్సీ కెమిస్ట్రీ బోటనీ ఎంఎస్‌డబ్ల్యూ, బిఈడి పూర్తి చేసి హిమాయత్ నగర్ మొయినాబాదులో, హైదరాబాదులో చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీలో నాలుగు సంవత్సరాలుగా పరిశోధకులుగా పూర్తిచేసే డాక్టర్ పట్టా అందుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఒక గిరిజన మహిళగా ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఈ సందర్భంగా యూనివర్సిటీ కులపతి డాక్టర్ సిహెచ్‌వి పురుషోత్తమ్ రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ డాక్టర్ సాత్వికరెడ్డిలు సునీతని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప కులపతి ప్రొఫెసర్ గుర్రపు దామోదర్, ప్రొఫెసర్ కవిత ప్రొఫెసర్ బి. శ్రీనివాస్, రీసర్చ్ డీన్ ఆచార్య ఆర్.క్రిస్టోఫర్, కంట్రోలర్స్ జగదీశ్ కుమార్, తదితర అధ్యాపకులు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాదె రాంబాబు పాల్గొన్నారు.

కోదండరాంకు ఎమ్మెల్సీతో సంబరాలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో జేఏసీ తెలంగాణ ఉద్యమకారులు ప్రొఫెసర్ కోదండరాం కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో గురువారం జేఏసీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు బాణాసంచ పేల్చి మిఠాయిల పంపిణీ చేశారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి నాటి ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల సాంబారావు, బట్టు సాంబయ్య, ఐలయ్య, రవి, సారంగంలు పాల్గొన్నారు.

గీతా కార్మికులను ఆదుకోవాలి

గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రంలో గీతా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి ఆదుకునేందుకు కృషి చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కన్వీనర్ ములుగురి యాకయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్సికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య గౌడ్ మాట్లాడుతూ రాబోవు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో గీతా కార్మికులను ఆదుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కోరారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గీత కార్మికులు నిరంతరం కష్టపడుతున్నారని, సాహస పేతమైన వత్తిలో అనేకమంది గీతా కార్మికులు ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. వత్తిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి గీతా కార్మికుడికి సేఫ్టీ మోకులు ఇప్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. స్పందించిన దీపా దాస్ మున్షి గీతా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ నాయకులు పాల్గొన్నారు.



రైతుబంధు డబ్బులు త్వరితగతిన విడుదల చేయాలి

- మండల అధికారుల పనితీరుపై అసహనం
- అధికారులు పూర్తి సమాచారంతో సభకు హాజరు కావాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-జఫర్‌గడ్

రైతులందరికీ పంటలకు పెట్టుబడి అందించి రైతుబంధు డబ్బులు త్వర త్వరగా విడుదల చేసి రైతులకు అందించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గురువారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రడపాక సుదర్శన్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. మొదట వ్యవసాయ పనితీరుపై చర్చించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్లస్టర్‌లో జరుగుతున్న పనుల గురించి వివరించాలని కోరగా వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద సరియైన రికార్డు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. అధికారుల పనితీరు బాగాలేదని పూర్తి సమాచారంతో ఉండాలని కానీ నోటి లెక్కలు చెప్పడం సరికాదన్నారు. మళ్ళీ వచ్చే మండల సభలో ఏ అధికారి అయిఒ పూర్తి సమాచారంతో రావాలని అన్నారు. సర్పంచ్‌లకు సంబంధించిన బిల్లులను పూర్తిగా రికార్డులు చేసి ఉంచాలని అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయం పూర్తిగా గబ్బిల కుంపలాగా ఉందని, వెంటనే మరమ్మతు చేయాలని సంబంధిత అధికాఉరులను ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయట్లేదన్నారు. జనవరిలోపే రైతుబంధు వేస్తానని చెప్పి అందరికి అందజేయలేదన్నారు. ఈ నెల 31 లోపు గత ప్రభుత్వం మాదిరిగానే అందరి రైతులకు రైతుబంధు జమ చేయాలని అన్నారు. రైతులకు మద్దతు ధర 500 పెంచుతామన్న హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రూ.2లక్షల రుణమాఫీ సైతం వెంటనే చేయాలన్నారు. అనంతరం ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు సేవలు అందించి ఈనెల 31 తో పదవీ ముగుస్తున్న సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బేబీ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, వైస్ ఎంపీపీ



కనకయ్య, తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ

నవతెలంగాణ-పాలకుర్తి

రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో విజయం కాంగ్రెస్ పార్టీ దేనిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు గురువారం హైదరాబాద్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి బూతు లెవెల్ సమావేశానికి కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లడంతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తో కలిసి సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి బూతు లెవెల్ సమావేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఏజెంటు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం శక్తి వంచన లేకుండా కష్టపడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రజలు రాష్ట్రంలో రాచరిక పాలనను అంతమొందించారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టిందని, రెండు గ్యారెంటీలను అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాదరణ పొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్,



కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఓ బి సి రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బైకాని ఐలేష్ యాదవ్, ముస్కు మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు గద్దం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, తొర్రూరు సొసైటీ మాజీ చైర్మన్ గోనె దామోదర్ రెడ్డి, ఆకుల నాగరాజు, వంగాల మహేందర్ రెడ్డి, కమ్మగాని శ్రావణ్ గౌడ్ పాల్గొన్నారు.

ఓటరు ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదు

- తహసిల్దార్ వెంకటేశం

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు భారతదేశ పౌరులుగా ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేశం మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కులం మతం జాతి వర్గం భాష లాంటి ఒత్తిళ్లకు లొంగకూడదన్నారు. స్వేచ్ఛ యుత వాతావరణం లో ఓటరుగా తమ కర్తవ్యాన్ని నెరవేర్చుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లింగారెడ్డి, ఆర్ ఐ లు రాకేష్, శరత్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



కొడకండ్ల : ప్రపంచ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులచే స్థానిక తహసిల్దార్ అంజయ్య ఆధ్వర్యంలో ఓటర్ దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటి చంద్రమోహన్ ఆర్ఐ శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థినికి తృతీయ బహుమతి

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని జిల్లాస్థాయిలో భవిష్యత్ ఓటర్లను చైతన్యపరిచే కార్యక్ర మాలలో భాగంగా ఎలక్షన్ యంత్రాంగం పద్య రచనా పోటీలు నిర్వహించారు. స్థానిక ఆదర్శ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని జి.సమీర జిల్లాస్థాయిలో తృతీయ బహుమతి గెలుపొందింది. గురువార14 వ జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందుకోగా పాఠశాల ప్రిన్సిపాల్ కర్ల క్రిష్ణవేణి , ఉపాధ్యాయ బందం అభినందనలు తెలిపారు.





భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు, మొగుళ్ళపల్లి, గణపురం మండలాలతోపాటు ములుగుజిల్లా ఏటూరునాగారంలో గురువారం 14వ జాతీయ ఓటర్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.



గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ -పాలకుర్తి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ప్రజలందరికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు మాట్లాడారు.ఎందరో పోరాట ఫలితమే గణతంత్ర దినోత్సవం అని, భారత రాజ్యాంగం ప్రకారం చట్టాలు అమలైన పర్వదినమని ఈ సంవత్సరం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారతీయులందరికీ మా హదయపూర్వక శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. త్యాగధనులు అందించిన ఈ గణతంత్ర రాజ్యాంలో దేశ సమగ్రతను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. జనవరి 26న మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాకలు కారణమైన యోధులను స్మరించుకోవాలని వారు అన్నారు.



ఎమ్మెల్సీ ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

- తాసిల్దార్ వినయలత

నవతెలంగాణ-లింగాలగణపురం

డిగ్రీ పూర్తి చేసిన వారు ఎమ్మెల్సీ ఓటు కోసం ఆన్లైన్ ఆఫ్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని తాసిల్దార్ వినయలత అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం గతంలో ఓటు హక్కు ఉన్న పట్టభద్రులు కొత్తగా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.1 నవంబర్2020 వరకు డిగ్రీ పూర్తి చేసుకున్న వారు ఫిబ్రవరి 6వ తేదీ లోపు ఆన్లైన్, ఆఫ్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. జాతీయ ఓటర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.



నూతన జీపీ భవనం ప్రారంభం

- సర్పంచ్ అన్నెపు పద్మ అశోక్

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో నూతనంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి నిధులతో నిర్మించిన నూతన భవనాన్ని సర్పంచ్ అన్నెపు పద్మ అశోక్ గురువారం ప్రారంభించి నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నన్ను సర్పంచిగా గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలుపుతూ, పాత గ్రామపంచాయతీ భవనం శిథిలా వ్యవస్థలో ఉండడంతో కూల్చివేసి కొత్త భవనం నిర్మించినట్టు తెలియజేశారు. పాత భవనం ప్లేసు తక్కువగా ఉండడంతో గ్రామ మధ్యలో కూరపాటి వారి సహాయంతో స్థలం ఇవ్వడంతో వారి సహకారంతో ప్రజల సహకారంతో భవనాన్ని నిర్మించినట్లు తెలియజేశారు. పార్టీలకు అతీతంగా తమ్మడపల్లి జి గ్రామాన్ని అంతర్గత రోడ్లు ఇతరత్న పనులతో గ్రామాన్ని అభివద్ధి పరిచినట్లు తెలియజేశారు. రానున్న కాలంలో మరింత గ్రామాన్ని అభివద్ధి పరచుకుందామని దాతలు ప్రజల సహకారంతో మరింత అభివద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షరీఫుద్దీన్, పిఏసిఎెచ్ చైర్మన్ కర్ణాకర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు, వార్డ్ మెంబర్లు స్వాతి, వాటి మెంబర్లు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన పోలోజు సత్యనారాయణ ఇటీవల మరణించాడు. గురు వారం అదే గ్రామానికి చెందిన నల్ల నాగుల వెంకటాచారి ఆ కుటుంబానికి 5000 రూపాయలు, 50 కిలోల బియ్యాన్ని అందజేసి ఆర్థిక చేయూతనిచ్చారు.



మెడికల్ కాలేజీకి మృతదేహం అప్పగింత

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ప్రతినిధుల ఆధ్వర్యంలో స్థానిక ఓ అనాధ ఆశ్రమంలో మతి చెందిన తొట్టి లక్ష్మమ్మ మత శరీరాన్ని గురువారం వరంగల్ లోని ది ఫాదర్ కొలంబో మెడికల్ సైన్సెస్ కు అప్పగించారు. లక్ష్మమ్మ మూడు నెలలుగా స్థానికంగా ఉన్న రాజేశ్వరి అనాధ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతూ నేడు ఉదయం మరణించింది. ఆశ్రమ నిర్వాహకులు రాజేశ్వరి అందించిన సమాచారంతో లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం అధ్యక్షులు కాముని శ్రీనివాస్ బాబు, శ్రీరాం శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలకు అప్పగించారు. ఈ కార్యక్రమంలోపూర్వ రీజన్ చైర్మన్ లు ఏనుగు నర్సిరెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, బైరు వెంకటేష్, వరి వేణుగోపాల్ రెడ్డి, దాసరి సుమన్, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్ సభ్యులు ఏలేటి సిద్ధులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



శిక్షణ శిబిరానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో నేడు జరిగే బూత్ లెవెల్ ఏజెంట్ శిక్షణ శిబిరానికి డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పలువురు తరలివెళ్లారు. సీనియర్ నాయకులు సర్వల నరసింగ రావు, నర్సిరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దూడల సిద్దయ్య గౌడ్, చీటకోడూర్-యశ్వంతపూర్ ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్ లతోపాటు జిల్లాలోని వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

బచ్చన్నపేట : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఎల్బీ స్టేడియంలో జరుగుతున్నటువంటి బూత్ లెవెల్ ఏజెంట్ శిక్షణ శిబిరానికి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ లికొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు తరలివెళ్లారు.

లింగాలఘనపురం : హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ సమావేశానికి స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గం ఇంచార్జి సింగాపురం ఇందిరా ఆదేశాల మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ కు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు , తదితరులు భారీగా తరలి వెళ్లారు. మండల అధ్యక్షుడు శివకుమార్, మండల ఇంచార్జి సదానందం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్, సంపత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ విరాళం

నవతెలంగాణ-లింఘాలగణపురం

మండలం కోత్తపెల్లి గ్రామంలో ఎస్సి కాలనిలో శ్రీ రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవుళ్ళ కళ్యాణ మహోత్సవం సందర్భంగా 5000 వేల రూపాయలను కమిటీ సభ్యులకు సాంస్కతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపిటిసి గుగ్గిళ్ళ నర్సయ్య గురువారం అందించారు. కార్యక్రమంలో కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం ఉపేందర్ కాలి వేణు దేవాలయ కమిటీ అధ్యక్షులు దాసరి జనార్ధన్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు దాసరి లింగన్న క్యాషియర్ అండ్ మేనేజ్మెంట్ దాసరి మల్లయ్య సలహాదారులు దాసరి నరసింహ బాబు వెంకటయ్య రామనర్సయ్య రాజు మల్లేష్ ఇస్తారి బుచ్చయ్య వెంకన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



డ్రైవర్ డే సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో డ్రైవర్లకు సన్మానం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గురువారం డ్రైవర్లకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పురం భూపాల్ రెడ్డి, డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్ మరియు వైస్ ప్రిన్సిపాల్ పురం ప్రీతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ డ్రైవర్ గుర్తు చాలా కీలకమని చాలా జాగ్రత్తగా నడిపినప్పుడే గమ్యానికి సేఫ్ గా చేరుకుంటారని, ఏ మాత్రం అప్రమత్తంగా ఉన్న ప్రమాదం జరగడానికి చాలా అవకాశాలు ఉన్నాయన్నారు డ్రైవర్ వత్తి చాలా బాధ్యతాయుతమైనది అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో డ్రైవర్లు ఉప్పలయ్య,సురేష్,వెంకన్నవెంకటేష్ పాల్గొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక పోటీలకు పెద్దవంగర జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి హేమంత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుదారపు శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో నిర్వహించిన వైజ్ఞానిక పోటీల్లో సీనియర్ విభాగం నుండి పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న హేమంత్ 'లో కాస్ట్ ఫర్టీలైజర్ డిస్పెన్సర్' అనే అంశంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ కొక్కుల శ్రీధర్, విద్యార్థి హేమంత్ ను ఉపాధ్యాయ బందం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగ, సదయ్య, అంజయ్య, టకీం పాషా, యాకన్న, వెంకన్న, విజయ్ కుమార్, షౌకత్ అలీ, శ్రీనివాస్, రంజిత్, హైమ, సువర్ణ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా విద్యార్థుల మెస్‌చార్జీలు పెంచాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు

నవతెలంగాణ-చిన్నగూడూరు



కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పట్ల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిన కాని మెస్ చార్జీలు పెంచక పోవడం వలన విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదు అన్నారు. సొంత భవనం లేక పోవడం వలన ఇరుకు గదుల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రతి విద్యార్థి భాగస్వాములు కావాలన్నారు. నూతన భవనం నిర్మాణంలో ఉండగా మధ్యలో ఆగిపోయిందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నూతన భావన నిర్మా ణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులతో ఉద్యమాన్ని ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, వినయ్, సోని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు రెండు గడ్డి వాములు దగ్ధం



నవతెలంగాణ-గార్ల

ప్రమాదవశాత్తు రెండుగడ్డి వాములు దగ్ధమైన సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది.గ్రామస్థులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాంపురం గ్రామంలో రైతులు సిరిమర్తి శ్రీను, సిరిమర్తి శ్రీనులకు చెందిన రెండు గడ్డి వాములు ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని తగలబడుతుండగ గ్రామస్థులు చూసి భయాందోళనలతో కేకలు వేయగా స్థానికులు నీటి తో ఆర్పే ప్రయత్నం చేశారు.అప్పటికే మంటలు వ్యాపిస్తుండటంతో డోర్నకల్ అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందించగా హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న ఫైరింజన్ ఫైర్ సిబ్బంది దగ్ధం అవుతున్న గడ్డి వాములను ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది. కాని అప్పటికే గడ్డి వాములు పూ ర్తిగా కాలిబూడిద అయ్యాయని బాధిత రైతులు వాపోయారు. ప్రమాదవశాత్తూ మంటలు అంటుకొని గడ్డి వాములు దగ్ధం అయి నష్టపోయిన పేద రైతులు సిరిమర్తి శ్రీను, సిరిమర్తి శ్రీను లకు ఒక్కొక్కరికి లక్షా రూపాయల చొప్పున నష్ట పరిహారాన్ని చెల్లించి ఆదుకోవాలని రాంపురం ఉప సర్పంచ్ ఎడపల్లి నవత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బాల్య వివాహాలపై అవగాహన

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని ఉగ్గంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో గురువారం బాల్య వివాహాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ చిత్తారి సోమన్న, సర్పంచ్ పూలమ్మ మాట్లాడారు. బాల్యవివాహాలు లేని గ్రామంగా మాన గ్రామంని తీర్చిదిద్దామని, బాల్యవివాహాలును అరికాడుదాం, మానవ అక్రమ రవాణాను అరికాడుదాం అని తెలిపారు. బాలా కార్మికులు లేకుండా పిల్లలు అందరినీ బడిలో చేరే విధంగా ఉండాలని ప్రతి ఒక్కరూ పిల్లల హక్కులను కాపాడాలని కోరారు. ఆపద సమయంలో చెల్లై హెల్ప్ లైన్ నెంబర్లను 1098, 100, 181 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ షేర్ ఎన్జీవో కమ్యూనిటి సోషల్ మెబిలేజర్ ఉమామహేరి, పంచాయతీ కార్యదర్శి సోమన్న, అంగన్వాడి టీచర్స్, గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు యాకుబ్, అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

27న మండలస్థాయి చెకుముకి పరీక్ష

నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మండల పరిధిలోని కేజీబీవీ, తెలంగాణ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ హైస్కూల్, అన్ని ప్రైవేట్ హై స్కూల్, ఎయిడెడ్ హై స్కూల్ యాజమాన్యాలకు తెలియచేయునది ఏమనగా ఈనెల 27న శనివారం ఉదయం 11 గంటలకు మరిపెడ పట్టణ కేంద్రం లోని కనకదుర్గ ఫంక్షన్ హాల్, మరిపెడ (బంగ్లా)నందు జనవిజ్ఞాన వేదిక వారు నిర్వహించే మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు విద్యార్థులు సమయానికిహాజరై విజయవంతం చేయాలని, విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచిని పెంచుకోవాలని విజ్ఞాన శాస్త్రం అభివద్ధికి కషి చేయాలని మండల ఇన్చార్జి ఎంఈఓ బి.పూల్‌చంద్, మండల నోడల్ అధికారి అనితా దేవి, సీతారాంపురం స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం రామచంద్రు, మరిపెడ మండల జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు బయగాని రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి ఊరుకొండ శ్రీనివాస్, చెకుముకి కన్వీనర్ సుభాన్ తెలిపారు. ఈ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులువివరాలకు: రామ్మోహన్ - 9441289274,సుభాన్ - 970460 3065, సంప్రదించాలని కోరారు.

తొర్రూర్ రూరల్ : మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీలను మండలంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో మండల స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని పోటీల నిర్వాహకుల జిల్లా ఉపాధ్యక్షుడు రాయిపల్లి యాకయ్య ఒక ప్రకటనలో తెలిపారు మండల పరిధిలోని జిల్లా పరిషత్ కేజీబీవీ గురుకుల మహాత్మ జ్యోతిరావు పూలే మరియు మండల పరిధిలోని అన్ని ప్రైవేటు ఎయిడెడ్ హై స్కూల్ పాఠశాల యజమాన్యాలకు తెలియజేయడం జరిగిందని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను 27 శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి బాధ్యులు కొండం వసుంధర్ చంద్రమౌళి యాకాంత్రం ఎద్దు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : జన విజ్ఞాన వేదిక నెల్లికుదురు మండల శాఖ ఈ నేల 27 న మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జనవిజ్ఞాన వేదిక నలుగురు మండల శాఖ అధ్యక్షుడు లింగమూర్తి ప్రధాన కార్యదర్శి దేశెట్టి యాకన్న గురువారం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లికుదురు మండల పరిధిలోగల అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ జనవరి 27 న నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నామని అన్నారు.

మండలంలో గల అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యజమాన్యాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము.

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది : ఆర్డీవో









నవతెలంగాణ-మరిపెడ

భారతదేశంలో ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న ఎన్నికలకు ఓటరు నిర్ణయించే ఓటు హక్కు చాలా విలువైందని తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు అన్నారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఓటర్స్ డే సందర్భంగా మహిళలకు కాలేజీ విద్యార్థినీలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో నిర్వహించిన ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించడం వల్లనే ప్రతి ఒక్కరికి ఓటు వేసుకుండే అవకాశం వచ్చింది అన్నారు. ఓటును ఎవరు దుర్వినియోగం చేసుకోవద్దని అందరూ ఓటు వేసే విధంగా చైతన్య ఇంకా తీసుకురావాలని కోరారు. డోర్నకల్ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో బి ఎల్ వో లు ఓటర్స్ డే ఘనంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి మరిపెడ ఎంపీపీ గూగులోత్ అరుణ రాంబాబు, తాహసిల్దార్ డి సైదులు, ఎంపీడీవో కే దన్ సింగ్, ఆర్ ఐ, భూక్య నంద నాయక్, సూపరిడెంట్, నారాయణరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, బి ఎల్ఓలు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ...

మరిపెడ పట్టణ కేంద్రంలోని ఓటర్స్ డే ని పురస్కరించుకొని గురువారం జాతీయ రహదారిపై మానవహారాన్ని చేపట్టారు. ఓటు హక్కును వాటి విలువలను మున్సిపల్ కమిషనర్ ఏ రాజు వివరించారు. ప్లే కార్డ్ చేతపుని రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. అంతేగాక 15 వార్డులో బిఎల్వోలు వారి పరిధిలో మానవహారాలు, ప్రదర్శనలు, నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

తొర్రూరు : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ బలబాద్ర వినోద్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ నందు నేషనల్ ఓటర్స్ డే పురస్కరించుకొని నేషనల్ ఓటర్స్ డే కు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ జాతీయ ఓటరు దినోత్సవం 2024 థీమ్ నేను కచ్చితంగా ఓటు వేస్తాను. నథింగ్ లైక్ ఓటింగ్, ఓట్ ఫర్ శుర్, ఈ థీమ్ ప్రతి వ్యక్తి తన ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రోత్సహిస్తుంది అని అన్నారు. ఓటర్లు తమ ఓటు వేయడం ద్వారా ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్యంలో ముఖ్య పాత్ర పోషించాలని ఈ థీమ్ చెబుతుందని అన్నారు. ఓటరు కి ఎంత పవర్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని, పౌరుల ఓట్లు మాత్రమే స్థానిక, ప్రాంతీయ, జాతీయ స్థాయిలో ఎవరు అధికారాన్ని చేపట్టాలో నిర్ణయిస్తాయని తద్వారా దేశం విధానాలు, దిశను నిర్దేశిస్తాయని, కాలానుగుణంగా జనాభా అవసరాలు, ఆకాంక్షలు మారుతున్నందున దేశ భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దడంలో యువత ఓటింగ్ మరింత ముఖ్యంగా మారిందని ఆయన తెలిపారు .అందుకే యువతరం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనే విధంగా, దేశ నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా ప్రోత్సహించాలి అందుకే నేషనల్ ఓటరు దినోత్సవం జరుపుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్టస్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్, వార్డ్ ఆఫీసర్స్ పట్టాభి, కనకరాజు, ప్రభాకర్, రాము, రేణుక, బిల్ కలెక్టర్లు వెంకన్న, ప్రశాంత్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధమని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్విని యోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవంను పురస్కరించుకొని వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కమిషనర్ సరస్వతి తో కలిసి గురువారం మున్సిపల్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 1947 లో స్వతంత్రం వచ్చిందనిముడేళ్ళ తర్వాత అంటే 1950 జనవరి 26న దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని దేశంలో ఎన్నికల సంఘాన్ని జనవరి 25, 1950 సంవత్సరంలో స్థాపించారన్నారు. దీంతో జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకొనుటకు జనవరి 25న ఎంచుకున్నారని అన్నారు. దేశంలోని పౌరులకు ఓటు పట్ల అవగాహన కల్పించడం, వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చేయడం, జాతీయ ఓటర్ల దినోత్సవం దేశంలోని పౌరులను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే లాగా ప్రోత్సహిస్తుందని అన్నారు. ఏ దేశమైన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటర్ లు ముఖ్యపాత్ర పోషిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, మున్సిపల్ ఏ ఈ రంజిత్, మేనేజర్ కట్టస్వామి, దొంగరి శంకర్, జైసింఘ్, అనిల్, జంప, హెల్త్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ శ్రావణ్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు పట్టాభి. రాజయ్య ప్రభాకర్, సుధాకర్, మురళి, రాము, లావణ్య, రేణుక, ఉపేంద్ర, మహేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ ఓటర్లకు సన్మానం

మహబూబాబాద్ : మున్సిపాలిటీ పరిధిలో గత అనేక సంవత్సరాలుగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న సీనియర్ ఓటర్లను మహబూబాబాద్ డేవిడ్ సన్మానించారు గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డు యందు జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కౌన్సిలర్ మార్నేనివెంకన్న ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్థానిక ఇంద్రానగర్ స్కూల్ యందు ముగ్గుల పోటీని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ ఆర్డిఓ అలివేలు మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి మరియు తాసిల్దార్ భగవాన్ రెడ్డి ఎన్నో సంవత్సరాల నుండి ఓటు హక్కును వినియోగించుకుంటున్న స్థానికులని సన్మానించడం జరిగింది.

ముగ్గుల పోటీలో విజేతరకు బహుమతులు అందజేయడం జరిగింది బి ఎల్ ఓ స్నేహ బిందు స్థానిక నాయకులు మార్నేని కిరణ్ కుమార్ పిట్టల గోపాల్ దిలీప్ ఇంద్రా రెడ్డి యాకన్న స్థానిక మహిళా మణులు వార్డువాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నెల్లికుదురు : ఓటర్ల దినోత్సవం నిర్వహించారు తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయం నుండి గురువారం అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి మనోహరం నిర్వహించి ప్రతిజ్ఞ చేసి ఓటు హక్కు పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు సందర్భంగా తాసిల్దార్ కోడి చింతల రాజు ఎస్సై క్రాంతి కిరణ్ డిప్యూటీ తాసిల్దార్ తరంగిణి ఎంపీడీవో శేషాద్రి ఎంపీ ఓ బండారు పార్థసారథి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఏపీవో మాధవి ఏపీఎం వరదయ్య మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి ఎంపీటీసీ వాణి శ్రీనివాస్ లు ఈ సందర్భంగా సీనియర్ ఓటర్ దారునికి ఘనంగా సత్కరించారు మరియు వికలాంగులకు కూడా శాలతో ఘనంగా సత్కరించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయ బందం ఐకెపి వెలుగు సిబ్బంది తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పోలీసు బందం విద్యార్థులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బయ్యారం : జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..ఓటు హక్కును వినియోగించుకుంటే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకున్నట్లే అని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థను తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇమ్మనుయల్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, మండల స్థాయి అధికారులు, ప్రజాపరిషత్, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడిన ఆరుగురి అరెస్టు

- దేవుడి ఇత్తడి వాహనాల స్వాధీనం : డీఎస్పీ వెంకటేశ్వర బాబు






నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు డివిజన్ పరిధిలోని మరిపెడ, దంతాలపల్లి, తొర్రూరు మండలాల్లోని పలు దేవాలయాలను టార్గెట్ చేస్తూ దేవుడి వాహనాలను ఎత్తుకుపోయిన ముఠాను తొర్రూరు పోలీసులు చేదించారు. ఆరుగురిని అరెస్టు చేశారు. 264 కిలోల పలు దేవుడి ఇత్తడి వాహనాలను, 45 కేజీల కాపర్ వైర్ ను, 60 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో డీఎస్పీ వెంకటేశ్వర బాబు మీడియాకు వివరాలను వెల్లడించారు. మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలోని సీతారామ స్వామి ఆలయం, తొర్రూరుమండలం మాటేడు వేణుగోపాలస్వామి ఆలయం, అమ్మపురం సీతారామ స్వామిఆలయం, పెద్దముప్పారం గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో దేవాలయాలను టార్గెట్ చేస్తూ నగదు, దేవుడి ఇత్తడి విగ్రహాలను దొంగలించుకు వెళ్లిన ఆరుగురి ముఠాను అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన ఆవుల సంజీవ (37), నాగిళ్ల నాగరాజు (32), ఎడ్ల వెంకటమ్మ (36), నాగిళ్ల దుర్గ (28) అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. వీరంతా నల్గొండ జిల్లా నకరికల్లు మండలం టీచర్స్ కాలనీకి చెందినవారుగా గుర్తించామన్నారు. వీరంతా కూలి పని చేసుకుని జీవనం సాగించే వారిని, అక్రమంగా, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో దొంగతనాలకు పాల్పడ్డారని తెలిపారు. ఈ ప్రాంతాల్లో దొంగతనాలు చేసి నల్గొండ జిల్లా కేతిపల్లి మండలం, గ్రామానికి చెందిన చింతల పుల్లారావు (45) అను నతనికి అమ్మి సొమ్ము చేసుకునేవారని డీఎస్పీ తెలిపారు. ఈ దొంగతనాలు గతవారం రోజులుగా జరుగుతున్నాయని, సీసీ కెమెరాల ఆధారంగానే కేసును చేదించడం త్వరితగతిన జరిగిందని తెలిపారు. గతంలో పలు దొంగతనాలు చేసినందువలన వీరిపై నల్గొండ జిల్లా కేతిపల్లి పోలీస్ స్టేషన్లో, కట్టంగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో, తుంగతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాల కేసులు నమోదు అయి జైలుకు కూడా వెళ్లి వచ్చారని డీఎస్పీ తెలిపారు. ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీలకు సూచించినట్లు ఆయన తెలిపారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు తెలిపారు. ఈ కేసు ను త్వరితగతిన చేదించిన డివిజన్ సిఐ, ఎస్సైలను డీఎస్పీ వెంకటేశ్వర బాబు అభినందించారు. రివార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సిఐ రాజు, తొరూరు సిఐ సత్యనారాయణ, ఎస్సై లు జగదీష్, రమేష్ బాబు, క్రాంతి కుమార్, రాజు, తాహర్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

రూ.10 లక్షల పోస్టల్ బీమా పాలసీ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-మరిపెడ

పోస్ట్ ఆఫీసులో భీమ ప్రీమియం చెల్లించి మతి చెందిన కుటుంబానికి 10 లక్షల రూపాయల చెక్కును అందించినట్లు వరంగల్ సబ్ డివిజన్ తపాల పర్యవేక్షకులు ఎస్ వి ఎల్ ఎన్ రావు గురువారం మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్లలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూలమ్రి తండ కు చెందిన వాంకుడోత్ రాజమ్మ ఇటీవల సహజంగా మరణించారు. పాలసీదారుడు ఇదివరకు తానంచర్ల బ్రాంచ్ తపాలా కార్యాలయంలో తపాలా శాఖ మూడవ పార్టీ అయినా బజాజ్ గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ రూ.5వేల ప్రీమియం తోటి పాలసీ ద్వారా పది లక్షల ప్రమాద బీమా పాలసీ చేసి ఉన్నారనీ తెలిపారు.ఈ పాలసీ కి నామిని ఐనా పాలసీదారుని కుమారుడు వాంకుడోత్.వీరన్న కి పది లక్షల ప్రమాద బీమా చెక్కును, వరంగల్ డివిజన్ తపాల శాఖ తరపున మా చేతుల మీదుగా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా తపాల శాఖ సహాయ పరిరక్షకులు యల్. సైదా నాయక్ ,తెలంగాణ సర్కిల్ బజాజ్ మేనేజర్ సిహెచ్ రవీందర్, బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ సంపత్ కుమార్, ఐ.పి.పి.బి మేనేజర్ బిసునీత, మహబూబాబాద్ యస్.పి.యం, సుధాకర్, మరిపెడ యస్.వో,బి.ప్రశాంత్ మెయిల్ వర్సెస్, మహబూబాబాద్ సబ్ డివిజన్ బి. సుమన్, బి.పి.యం. తానంచర్ల బి.వో, బి.పి.యం లు, ఈ కార్యక్రమంలో మూల మ్రి తండ సర్పంచ్ తేజావత్ జగిని లాలు నాయక్, తానంచర్ల సర్పంచ్ ధీగిజేర్ల శ్వేతా ఝాన్సీ ముఖేష్, ప్రధానోపాధ్యాయులు జి.అనితాదేవి, గ్రామ నాయకులు తేజావత్ నెహ్రు నాయక్, భరత్ కుమార్, తపాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఫిబ్రవరి 16 దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర బిజెపి ప్రభుత్వం హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయకుండా హమాలీల బ్రతుకలతో చెలగాటమాడుతుందని ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్ లో హమాలీ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు కార్యాలయంలో ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా విస్తత సమావేశం అంబటి వీరస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చిందని, తక్షణమే ఆ లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, 55 ఏళ్ల దాటినా కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వ్యక్తిగత ఇన్సూరెన్స్ ప్రభుత్వం చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ఆయ న కార్మికులను కోరారు. లిఅనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడిగా అంబటి వీరాస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.లి ఈ కార్యక్రమంలో హమాలి యూ నియన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, బత్తుల వెంకన్న, సముద్రాల వెంకన్న, రవి, లక్ష్మణ్, లాలు, జరుపుల వెంకన్న, ప్రవీణ్, సత్యం, మల్లయ్య, కాంతి లచ్చు, హరి, మన్ని తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కే.సాయికుమార్

నవతెలంగాణ-మహబూబాబాద్

భారత విద్యార్థి ఫెడరేషన్ఆ ధ్వర్యంలో ఫిబ్రవరి 9,10 తేదీలలో 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్ట్ ను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని గురువారం కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సాయి కుమార్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు,పోటీ పరీక్షల్లో విద్యార్థులకు సిద్ధం చేసేందుకు, తమలో ఉన్న భయం పోగొట్టేందుకు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని , ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లాస్థాయిలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ పోరాటాలే కాదు విద్యార్థులు చదువులోని ముందుండాలని,బంగారు భవి ష్యత్తు కలిగి ఉండాలని లక్ష్యం తోటి టాలెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ సింహాద్రి, పట్టణ నాయకులు రాజేష్,వినయ్, ప్రణయ్,నిఖిల్, సిద్ధార్థ్,చింటు, సన్ని తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | జనవరి 26, 2024 | www.navatelangana.com

ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు



- అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-రేగొండ

ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వర్తించిన బీఎల్‌ఓలకు ఉత్తమ అవార్డులను అందజేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులందరు మరింత రెట్టింపు ఉత్సాహం తో పని చేస్తూ జిల్లాను అభివద్ధి పథంలో నడిపించాలని అన్నారు. 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని రేగొండ కొత్తపల్లి గోరి, మండలాలకు చెందిన ఉత్తమ బీఎల్‌ఓ సూపర్వైజర్‌లు పకిడే రాజయ్య, పొనగంటి రమేష్ అవార్డులను అందుకున్నారు. ఉత్తమ బీఎల్‌ఓలుగా పంచాయతీ కార్యదర్శి కె.మాలతి, జగ్గయ్యపేట గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్లు యం.డి.రజియా, సీహెచ్ లలిత, కారోబార్ రమేష్ అవార్డులు అందుకున్నారు. వారందరిని జిల్లా ట్రెసా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు మార్క రాజ్మోహన్, ప్రధాన కార్యదర్శి ఎండి రజాక్ గారలు అభినందించారు.



పనులు జరుగుతున్నాయి

- నాణ్యత పాటించట్లేదనేది అవాస్తవం
- పంచాయతీరాజ్ ఈఈ అజయ్‌కుమార్



నవతెలంగాణ - ములుగు

మేడారం జాతర సందర్భంగా జరుగుతున్న కన్నెపల్లి గ్రామంలో వడ్ల లోడ్ లారీలు బయటకు వెళ్లే మార్గం లేక రెండు రోజులు పని ఆపాల్సిన వచ్చిందని, ఊరట్టం కాల్వపల్లి తాత్కాలిక రోడ్డు పనులు ఇంకా పూర్తి కాలేదని, మొరం పోయాల్సిన పనులు జరుగుతున్నాయని పనుల్లో అధికారులు నాణ్యత పాటించట్లేదనే వార్తల్లో వాస్తవం లేదని ములుగు పంచాయతీరాజ్ ఈఈ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క ఆదేశాల మేరకు సంబంధిత క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ తరచూ పనులు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. క్వాలిటీ కంట్రోల్ డీఈ, ఏఈ, టెక్నీషియన్స్ టెస్టింగ్ పరికరాలతో ప్రతి స్టేజిలో నాణ్యతకు సంబంధించిన టెస్టులు చేస్తున్నామని అన్నారు. స్థూపం నుండి ఊరట్టం వరకు రోడ్డు నత్తనడక నడుస్తుదన్న విషయంలో కూడా వాస్తవం లేదని స్పష్టం చేశారు.



నేరాల నియంత్రణకు కార్డన్ సెర్చ్

- జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్ చేపడుతున్నట్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్ అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి జయశంకర్ విగ్రహం వరకు సుమారు 80 మంది పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరైన ధవ పత్రాలు లేని 48 బైక్‌లు, 40 లీటర్ల మద్యం, 28 లీటర్ల గుడుంబా, నెంబర్ ప్లేట్ లేని 40 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని పోలిస్ స్టేషన్‌కు తరలించారు. సంబంధిత వాహనాల యజమానులు ధ్రువపత్రాలను పోలీస్‌స్టేషన్‌లో చూపించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. ప్రజల రక్షణ కోసమే పోలీసులు ఉన్నారని ఎస్పీ అన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, నేరస్తులు ఆశ్రయం పొందితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్ప డితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత మత్తుకు బానిస కావొద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. అనంతరం డీఎస్పీ రాములు మాట్లాడుతూ కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సిఐ వేణు చందర్, భూపాలపల్లి ఎస్సైలు, శ్రావణ్, సంధ్యారాణి, శ్రీనివాస్, ఘనపురం ఎస్ఐ సాంబమూర్తి, రేగొండ ఎస్సై రవికుమార్, మొగుళ్ళపల్లి ఎస్సై మాధవ్ చిట్యాల ఎస్సై రమేష్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది, భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వన్య ప్రాణులను వేటాడడం నేరం

- వన్యప్రాణి విభాగ క్షేత్ర అధికారిని జే శిరీష

నవతెలంగాణ-గోవిందరావుపేట

వన్యప్రానులను వేటాడడం చట్టరీత్యా నేరమని, కఠిన చర్యలు తప్పవని పస్రా రేంజ్ విభాగం క్షేత్ర అధికారిని జే శిరీష అన్నారు. గురువారం మండలంలోని గొత్తికోయ గుడాలలో ఫారెస్ట్ రేంజ్ సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనంతరం వేటకు ఉపయోగించే పని వస్తువులను స్వాధీనం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ సిహెచ్ సందీప్, వి నరసయ్య శివప్రసాద్, బీట్ ఆఫీసర్స్, బేస్ క్యాంప్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులు ఓటర్ నమోదు చేసుకోవాలి



- ఘనంగా 14వ జాతీయ ఓటర్ దినోత్సవం

నవతెలంగాణ-భూపాలపల్లి

18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని (బంగ్లాస్ ఏరియా) పాత కలెక్టర్ కార్యాలయం నుండి సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీని అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్డీవో రమాదేవితో కలిసి అయన ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓటు హక్కు వినియోగం ప్రతిజ్ఞ చేయించారు. అత్యధిక సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులను సన్మానించారు. ఎన్నికలలో ఉత్తమ సేవలు అందించిన బూత్ లెవల్ ఆఫీసర్ల(బిఎల్ఓ)కు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలు పంపిణీ చేశారు. జిల్లా అధికారులు, బీఎల్‌ఓలు, తహసీల్దార్‌లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...

మహాదేపూర్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ ఓటరు దినత్సవ వేడుకలు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ చంద్ర పల్కల ప్రసాద్ మాట్లాడుతూ... దేశ అభివృద్ధి యువత చేతుల్లోనే ఉందని అన్నారు. అధ్యాపకులు సమ్మయ్య సదాశివ్, సంధ్య శ్వేత, నాగలక్ష్మిశైలజ పోచయ్య, పిన్నయ్య నాన్ టీచంగ్ సిబ్బంది లక్ష్మణ్, రాజయ్య, తదితరులు పాల్గన్నారు.

టేకుమట్ల : 14వ జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో గురువారం స్థానిక తహసిల్దార్ మంజుల ఆధ్వర్యంలో ర్యాలీ, తాసిల్దార్ కార్యాలయ ఆవర ణలో రంగోలి నిర్వహించారు. ఎంపీడీవో అనిత, నయాబ్ తాసిల్దార్ భాస్కర్, సీనియర్ అసి స్టెంట్ విజయ్, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గణపురం : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసిల్దార్ మురళీధర్ రావు, ఎస్సై మచ్చ సాంబమూర్తి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జెడ్పీఎస్ఎస్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలిలో అధికారులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మార్వై దేవేందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్, దూలం కుమారస్వామి పాల్గొన్నారు.

తాడిచెర్ల జూనియర్ కళాశాలలో...

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం భూపాలపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించారు. అధ్యాపకులు, కళాశాల సిబ్బంది విద్యార్థులతో కళాశాల సేఫ్ నోడల్ అధికారి ఎం నరేందర్ ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్, అధ్యాపకులు వెంకట్ రెడ్డి, కరుణాకర్, స్వరూప రాణి, నరేష్, రమేష్, భరత్ రెడ్డి, రవి, జైపాల్, ఉమామహేశ్వరి కళాశాల సిబ్బంది రవి, షబ్బీర్ పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులతో తహసీల్దార్ సునీత ఆధ్వర్యంలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్లను సన్మానించారు. విద్యార్థులకు వ్యాసరచన, రంగవల్లి పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంపీపీ సుజాత సంజీవరెడ్డి, సర్పంచ్ ధర్మారావు, ఆర్ఐ సురేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేగొండ : ఓటరు దినోత్సవం పురస్క రించుకొని రేగొండ ఎంపీడీవో కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. రేగొండ మం డలంలో గోరికొత్తపల్లి కార్యాలయంలో రంగోలి కార్యక్రమం నిర్వహించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, రేగొండ గోరుకొత్తపల్లి మండలాల తాసిల్దార్లు తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, రాజు, ఎంపీడీవో సురేందర్, మండల పంచాయతీ అధికారి రాంప్రసాద్ పాల్గొన్నారు.

మహదేవపూర్ : ఓటు హక్కును వినియోగించుకోవాలని తాసిల్దార్ లక్ష్మీరాజయ్య అన్నారు. మహాదేవపురం మండల కేంద్రంలో గురువారం జాతీయ ఓటు హక్కు దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు కాలేజీ నుండి శ్రీపాదరావు విగ్రహం వరకు ర్యాలీ చేపట్టి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ లక్ష్మీరాజయ్య ఎంపీడీవో రవీంద్రనాథ్ మాట్లాడుతూ నిర్భయంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సీడీపీఓ రాధిక, డిప్యూటీ తహసిల్దార్ కష్ణ, ఐకేపీ ఏపీఓ రవి, ఎంపీవో ప్రసాద్, రెవెన్యూ, మండల పరిషత్, ఉపాధిహామీ , ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు అత్యంత శక్తివంతమైంది : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ - ములుగు

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్ డి వేణు గోపాల్‌తో కలిసి పాల్గొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. అందరితో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. జరిగిన ఎన్నికలలో బీఎల్‌ఓల పనితీరు అభినందనీయమని అన్నారు. వచ్చే ఎన్నికలలో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీఓ అంకిత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల కమిషన్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. అదనపు కలెక్టర్(రెవెన్యూ) వేణుగోపాల్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, డీఆర్‌డీఓ నాగ పద్మజ, డీఎస్పీ రవీందర్, తహశీల్దార్లు, డీటీలు, బీఎల్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.

ములుగు డిగ్రీ కళాశాలలో....

ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం అధ్యక్షతన రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి ఉదయశ్రీ ఆధ్వర్యంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాల సిబ్బంది విద్యార్థులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి కె రజినిలత, ఐక్యూఏసి కోఆర్డినేటర్ రమేష్ చంద్ర శ్రీకాంత్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం వెంకన్న, అధ్యాపకులు డాక్టర్ డి సమ్మయ్య, డాక్టర్ జి మహేందర్, డాక్టర్ వివిఎస్ ఉమా దేవి, డాక్టర్ పి నాగమణి, డాక్టర్ జె.శంకర్, డాక్టర్ విజిత ఆర్. తేజోలత, శ్రీనివాస్, వి.నవీన్, అధ్యాపకులు ఎం వెంకన్న వందన పాల్గొన్నారు.

సన్‌రైజర్స్ హైస్కూల్‌లో...

ములుగు సన్ రైజర్స్ హై స్కూల్ లో గురువారం జాతీయ ఎన్నికల దినోత్సవం సందర్భంగా మాక్ ఎలక్షన్ నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పెట్టం రాజు ఎన్నికల పోలింగ్ బూత్ రూమ్‌లను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఓటు విలువ ఎలా సద్వినియోగం చేసుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సోషల్ టీచర్ అజ్మీర రతన్ సింగ్ ని అభినందించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ బలుగూరి జనార్దన్, పాలకుర్తి సూరయ్య, జర్నలిస్టులు జె శ్రీనివాస్, సిహెచ్ రాజు వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : దేశ ప్రగతిని నిర్ణయించడంలో ప్రజలకు ఓటు హక్కు బ్రహ్మాస్త్రం వంటిదని తహసీల్దార్ భైరి వీరస్వామి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ వీరస్వామి కార్యాలయ సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. డిప్యూటీ తహశీల్దార్ మల్లేశ్వర్ రావు, ఆర్ఐ కుమారస్వామి, ఏసుపాదం, జూనియర్ అసిస్టెంట్ గుండేబోయిన నందకిషోర్, కార్యాలయ సిబ్బంది నరేష్, శ్రీనివాస్, రాము, పాష తదితరులు పాల్గొన్నారు..

గోవిందరావుపేట : 14వ జాతీయ ఓటర్ దినోత్సవం కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలో మండల ఎన్నికల అధికారి అయిన తాహసిల్దార్ సజన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఓటర్లతో కలిసి 153 వ జాతీయ రహదారిపై హై స్కూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుండి దుంపలగూడెం సర్కిల్ రోడ్డు వరకు ర్యాలీ చేపట్టారు. సీనియర్ సిటిజన్స్ సామ మోహన్ రెడ్డి, పూలమ్మను, కొత్త ఓటర్‌లను సత్కరించారు. కొత్త ఓటర్లతో ఓటర్ దినోత్సవ కార్యక్రమ ప్రతిజ్ఞ చేయిం చారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ మమత ఆర్ఐలు రాజేందర్, సుధాకర్ పాల్గొన్నారు.

ఏటూరునాగారం ఐటీడీఏ : ఓటు హక్కు మన జన్మ హక్కు అని తహసిల్దార్ ఖాజామొహినొద్దీన్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, బీఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువత స్థానిక బీఎల్‌ఓలు, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. విద్యాశాఖ జిల్లా క్వాలిటి కంట్రోల్ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి, హెడ్మాస్టర్ సాంబశివరావు, డీటీ రాజేశ్వర్‌రావు, రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అటవీశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛమేడారం

- లింగాల రేంజ్ ఆఫీసర్ డి శ్రీరామ్

నవతెలంగాణ- తాడ్వాయి

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతరైన మేడారం మహాజాతర సందర్భంగా ములుగు జిల్లా అటవీ శాఖ అధికారులతో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. గురువారం లింగాల రేంజ్ ఆఫీసర్ డి శ్రీరామ్ ఆధ్వర్యంలో లింగాల, కొడిశెల సెక్షన్లలో ఫారెస్ట్ అధికారులు లింగాల, కొడిశల అడవి ప్రాంతాలలో, రహదారి పొడవున, అటవీశాఖ కార్యా లయాల ముందు, గ్రామంలో చెత్తాచెదారం ప్లాస్టిక్ కవర్లు తొలగించి స్వచ్ఛ మేడారం కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాల రేంజ్ అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ... మేడారం జాతరలో సందర్శకులు తీసుకొచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించామన్నారు. ఖమ్మం జిల్లా నుంచి గుండాల మీదుగా లింగాల, కొడిశెల, పస్రా మీదుగా మేడారం వెళ్తూ ప్లాస్టిక్ కవర్లు వ్యర్థ పదార్థాలు అడవి మార్గంలో పడేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించామని అన్నారు. స్వచ్ఛ మేడారం లక్ష్యంగా ముందుకు సాగుతున్నమని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల సెక్షన్ ఆఫీసర్ చందా ఆదినారాయణ, కొడిశల సెక్షన్ ఆఫీ సర్ ముని, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు శివాజీ, సందీప్, కళ్యాణి, బీట్ ఆఫీసర్లు బెస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు తరలింపు.. గ్రామస్తుల అడ్డగింత

నవతెలంగాణ-గణపురం

మహిళా సంఘాల సభ్యులకు వచ్చిన కుట్టు మిషన్లు తిరిగి పీడీ ఆఫీస్‌కు తరలిస్తుండగా గురువారం గ్రామస్తులు మహిళా సంఘ సభ్యులు అడ్డుకున్న సంఘటన చెల్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే... గత అసెంబ్లీ ఎన్నికల ముందు మహిళా సంఘాల సభ్యులకు కుట్టు మిషన్లు మంజూరు అయ్యాయి. పెద్ద గ్రామాలు అయిన చెల్పూర్ గణపురం కు 45 చొప్పున మంజూరు కాగా మిగతా గ్రామాలకు 10 చొప్పున మొత్తం 210 వచ్చాయి. వీటిని పంచే క్రమంలో ఎన్నికల కోడ్ రావడంతో వాటిని ఆయా



గ్రామ పంచాయతీలలో కొన్ని రైతు వేదికలో భద్రపరిచారు. ఎన్నికలు అయిపోయినప్పటికీ ఇప్పటివరకు వాటిని మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేయలేదు. కుట్టు మిషన్లు ఎవరెవరికి పంపిణీ చేయాలో సంబంధిత సీసీలకు అప్పగించడంతో లిస్ట్ కూడా తయారైంది. కానీ పిడి ఆఫీస్ నుండి చెల్పూర్ గ్రామపంచాయతీలో ఉన్న కుట్టు మిషన్లు ఆఫీస్ తీసుకురావాలని చెప్పడంతో ఎంబికే శకుంతల వాటిని తీసుకెళ్లేందుకు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు మహిళా సంఘ సభ్యులు మహిళా సంఘాలకి వచ్చిన కుట్టు మిషన్‌లను ఎలా తరలిస్తారని గ్రామస్తులు కోలా రవీందర్, అల్లూరి శ్రీనివాస్, పొన్నం రమేష్,పొనగంటి సతీష్ వివిధ మహిళా సంఘం ప్రతినిధులు అడ్డుకున్నారు. వచ్చిన కుట్టు మిషన్లను ఇక్కడే పంపిణీ చేయాలన్నారు. లిస్ట్ కూడా తారుమారు చేశారని వారు ఆరోపించారు. పాత లిస్టు ప్రకారం పంపిణీ చేయాలని కోరారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- పీఆర్‌టీయు క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు గురువారం జిల్లా కేంద్రంలో పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యంగా సీపీఎస్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ సౌకర్యం కలిగించేలా కృషి



చేయాలని.. 317 జీవో సవరించి ఉపాధ్యాయుల స్థానికత ఆధారంగా బదిలీ చేయాలని, స్పౌజ్ బాధితులకు న్యాయం చేయాలని... పలు ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధనకు కృషి చేయాలని పీఆర్టీయూ నాయకులు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రాచర్ల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత, జిల్లా ఉపాధ్యక్షుడు ఏల్పుల సాగర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు యస్ కరుణశ్రీ, జిల్లా కార్యదర్శులు కే అశోక్, గంటా రామకష్ణ, నాయకులు శరత్, రమేష్, రాజ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి

నవతెలంగాణ-మంగపేట

పెండింగ్ మెస్ ఛార్జీల విడుదల కోసం ఈ నెల 29న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టబోయే కలెక్టరేట్ ముట్టడికి విద్యార్థులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల శాక అధ్యక్షుడు జాడి యుగేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమా వేశంలో రవి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసి సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మరో రెండు నెలల్లో ఇంటర్ పదవ తరగతి పరీక్షలు వున్నాయని, వెంటనే మెస్ చార్జీలు ఇవ్వాలని కోరారు. సవంత్సర కాలంగా అప్పులతో వసతి గృహాలను నెట్టుకొస్తున్న వార్డెన్లు చేతులెత్తేసే పరిస్థితులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ మెస్ చార్జీలను విడుదల చేసి మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 29న కలక్టరేట్ ముట్టడి చేపడతామని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సిద్దు, నాయకులు బాలు,రవితేజ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

నవతెలంగాణ - ములుగు

జిల్లా రవాణా అధికారి కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాహన దారులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా ద్వి చక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా కార్యాలయ అధికారులు, వాహనదారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్

ములుగు - భూపాలపల్లి

శుక్రవారం | జనవరి 26, 2024 | www.navatelangana.com



మహదేవపూర్ మండలంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ తీస్తున్న అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మహదేవపూర్



విద్యార్థిని విద్యార్థులు ఓటు విలువ ఎలా సద్వినియోగం చేసుకోవాలో అనే అంశంపై అవగాహన కల్పించారు. సన్‌రైజర్స్ హై స్కూల్ కరస్పాండెంట్ పెట్టం రాజు పాల్గొని ఓటర్ ఆవశ్యకతపై వివరించారు.

నవతెలంగాణ - ములుగు



వరి పొలాల్లో క్షేత్ర సందర్శన

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామ శివారు వరి పంట పొలాల్లో మండల వ్యవసాయ అధికారి సుధాకర్ గురువారం క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా వరిలో కాండం తొలుచు పురుగు అధికంగా ఉండడాన్ని గమనించినట్టు ఏఓ తెలిపారు. దీని నివారణకు అధికారుల సూచనల మేరకు మందులు పిచికారి చేయాలని అన్నారు.

తప్పిపోయిన సీతారాంపురం వాసి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన పెద్ది శ్రీనివాస్(45) వేములవాడలో తప్పిపోయాడు. బాధితుడి భార్య పెద్ది సరిత తెలిపిన ప్రకారం ఈనెల 21న సీతారాంపురం గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు వేములవాడ లోని రాజరాజేశ్వరి దేవస్థానానికి వెళ్లారు. అక్కడ దర్శనం చేసుకుని తెల్లవారి 22న పోచమ్మ తల్లి బోనాలు చేసేందుకు వెళ్లి కోడిని తీసుకువచ్చేందుకు షాపు వద్దకు వెళ్లారు. బాధితుని భార్య మిగతావారు పోచమ్మ తల్లి దర్శనం కోసం లైన్ లో ఉండగా శ్రీనివాస్ రాలేదు. దర్శనం అనంతరం శ్రీనివాస్ కోసం వెతకగా ఆచూకి లభించలేదు. దీంతో వేములవాడ పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేమని, బాధితుడు బ్లాక్ జర్కిన్ తెలుపు రంగు చొక్కా, బ్లాక్ పాయింట్ ధరించినట్టు తెలిపారు.



కాళేశ్వరంను కరీంనగర్ ఎమ్మెల్యే సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం లోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని గురువారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ముందుగా వారికి అర్చక స్వాములు రాజగోపురం నుండి మర్యాద పూర్వక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చక స్వాములు స్వామి వారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



28న అంబేద్కర్ సంఘం మండల కమిటీల ఎన్నిక

ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యాదర్శి పుల్ల మల్లయ్య

నవతెలంగాణ-రేగొండ

ఈ నెల 28న రేగొండ, ఘణపూర్ మండలాల మండల కమిటీల ఎన్నిక ఉంటుందని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యాదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. గురువారం రేగొండ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు రొంటాల సదానందంతో కలిసి మల్లయ్య మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, దౌర్జన్యాలు అవమానాలు మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేడని అన్నారు. గ్రామ, మండలాల అంబేద్కర్ యువజన సంఘాల బలోపేతం కోసం మండల కమిటీలు వేస్తున్నట్టు తెలిపారు. ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు పుల్లా ప్రేమ్ సాగర్, జిల్లా నాయకులతో పాటు రాష్ట్ర నాయకులు హాజరవుతారని కులమతాలకతీతంగా బడుగు బలహీన వర్గాలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ పాల్గొన్నారు.



గోదావరి నదీ హారతి కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర్ణమి రోజు గోదావరి నదీ హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కాళేశ్వరం గోదావరినదిలో గురువారం గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడీ రామ్ రెడ్డి , అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా దొంగల అరెస్ట్

రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-మహదేవపూర్

పంట పొలాల్లోని ట్రాన్స్‌ఫార్మర్‌ల కాపర్ వైరు చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగలను పోలీసులు అరెస్టు చేసన సంఘటన మహదేవపూర్ మండలంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఐదుగురు నిందితులు కాటారం మండలం గూడూరు గ్రామానికి చెందిన దుర్గం బాలరాజు, భూపాలపల్లి మండలం జంగేడు గ్రామానికి చెందిన చీమల ప్రవీణ్, మహదేవ్‌పూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన గోమాస దేవరాజు, కాటారం మండలం గూడూరు గ్రామానికి చెందిన దుర్గం రాజబాబు, భూపాలపల్లికి చెందిన రావుల ప్రవీణ్ జల్సాలకు అలవాటు పడి అక్రమ మార్గంలో డబ్బు సంపాదించేందుకు నిర్ణయించుకున్నారు. పంట పొలాల్లోని ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్లను పానాలతో విప్పి అందులోని కాపర్ వైర్‌ను అమ్మి సొమ్ము చేసుకునేందుకు ప్రణాళిక రూపొందించుకున్నారు. మహదేవ్‌పూర్ మండలం బ్రాహ్మణపల్లి, సూరారం, ఎలికేశ్వరం, మెట్ పల్లి గ్రామాల శివారు ట్రాన్స్ఫార్మర్లను కాటారం మండలంలోని మూడు గ్రామాల శివారులలో, గణపురం మండలంలోని రెండు ప్రాంతాలలో పంట పొలాల్లోని ఎలక్ట్రిక్ ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి కాపర్ వైర్‌ను దొంగలించారు. ఈక్రమంలో



సదరు నేరస్థులను మహదేవ్ పూర్ పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి 2 ఆటోలు, 1 బైక్, 4 సెల్ ఫోన్‌లు, 58కిలోల రాగి వైరు, పానాలు స్వాధీనం చేసుకునిగ ురువారం రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ కిరణ్, ఎస్ఐకే ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



బీఎల్‌ఏల సమావేశానికి తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,యూత్ నాయకులు,మహిళ నాయకురాళ్లు అత్యధిక సంఖ్యలో పిసిసి పిలుపు మేరకు, రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాలతో హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియానికి తరలి వెళ్లారు.



మహదేవపూర్ : హైదరాబాద్‌లో జరగబోయే బీఎల్ఏల శిక్షణ శిబిరానికి గురువారం మండలం నుండి అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ కన్వీనర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లారు.



మంచినీళ్ల దుర్గయ్యకు ఎంపీ టికెట్ ఇవ్వాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్

నవతెలంగాణ-మహదేవపూర్

కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైన మంచినీళ్ల దుర్గయ్యకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీ టికెట్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ కోరారు. గురువారం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులకు అండగా దండగ ఉంటూ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించారని అన్నారు. గతంలో సర్పంచ్‌గా ప్రస్తుతం ఎంపీటీసీగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. పార్టీ గడ్డు కాలంలో ఉన్న కూడా పార్టీ కోసం నిరంతరం సేవ అందించారని అన్నారు. దళిత బిడ్డ మంచినీళ్ల దుర్గయ్యకు కాంగ్రెస్ తరఫున ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరారు. దళితులు, దళిత సంఘాలు ఏకమై దుర్గయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్, మంతెన రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 4న ,పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఫిబ్రవరి 4న జరుపుకునే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు కాకుల మార్రి ప్రదీప్ కుమార్, కూనూరు అశోక్, గోరంట్ల సత్యం, ఇరుస వడ్ల బిక్షపతి తెలిపారు. ఈ సమ్మేళనానికి 1990-91 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులతో పాటు అప్పటి ఉపాధ్యాయులు కూడా పాల్గొంటారని అన్నారు. ఏటూరునాగారం కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాలతో పాటు పలు గ్రామాలకు చెందిన పూర్వ విద్యార్థులు సమ్మేళనంలో పాల్గొననున్నారని అన్నారు. ఎస్ఎస్సి పూర్తయి 33 సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత మళ్లీ అప్పటి విద్యార్థులు కలువనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉంటుందని తెలిపారు.



మండలంలో ఉత్తమ ఉద్యోగులు వీరే

నవతెలంగాణ -తాడ్వాయి

గణతంత్ర దినోత్సవం భాగంగా తాడ్వాయి మండలం నుండి ఇద్దరు ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక అయ్యారు. తాడ్వాయి మండల తహశీల్దార్ తోట రవీందర్, నార్లాపూర్ ఐసిడిఎస్ అంగన్వాడీ సెకండ్ సెంటర్ అంగన్‌వాడీ టీచర్ వి అనసూర్య ఎంపికయ్యారు. వారు నేడు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలో కలెక్టర్, మంత్రి చేతుల మీదుగా పురస్కారాలు అందుకోనున్నారు. వీరు మండలంలో నిరంతరం కృషి చేసినందుకు ఉత్తమ అవార్డులు అందుకున్నందుకు ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



గణతంత్ర వేడుకలకు తాడ్వాయి విద్యార్థిని నాగేంద్ర

నవతెలంగాణ -తాడ్వాయి

భారతదేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న గణతంత్ర వేడుకల్లో ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థిని బాడిషా నాగేంద్ర, (9వ తరగతి) పాల్గొంటున్నారని ఆశ్రమ పాఠశాల హెచ్ఎం లకావత్ పద్మ తెలిపారు. ఈ విద్యార్థిని క్రీడలలో మరియు క్రమశిక్షణలో విద్య అభ్యసించడంలో కూడా ఉత్తమ విద్యార్థినిగా ఎదుగుతున్నట్లు తెలిపారు. విద్యార్థికి గణతంత్ర వేడుకల్లో పాల్గొనడానికి ప్రత్యేక ఆహ్వానం వచ్చినట్లు తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీతో పరిచయ కార్యక్రమం ఉంటుందని, గణతంత్ర వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు.



14వ జాతీయ ఓటర్ దినోత్సవం కార్యక్రమాన్ని గురువారం గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల ఎన్నికల అధికారి, తహసిల్దార్ సృజన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

నవ తెలంగాణ-గోవిందరావుపేట



జూట్ బ్యాగ్‌ల తయారీ శిక్షణ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం మైక్రో స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్(ఎంఎస్ఎంఈ) సౌజన్యంతో మహిళలకు జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కార్యక్రమం గురువారం జిల్లా కేంద్రంలోని సేవా భవన్ కార్యాలయంలో ప్రారంభించారు. భూపాలపల్లి ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు బళ్లారి మాధవి శ్రీనివాసరావు, ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు హాజరై ప్రారంభించారు. శిక్షణ కార్యక్రమం ఐదు రోజులపాటు శిక్షకురాలు లక్ష్మీ శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీర తుకారం(డీజీఎం పర్సనల్), బి శ్యాం ప్రసాద్(డివైపిఎం), లేడీస్ క్లబ్ సభ్యురాలు మని భాను ప్రసాద్, సేవా సెక్రెటరీ జి లక్ష్మి, కందికట్ల ప్రవీణ్(సేవా కో-ఆర్డినేటర్), సేవ సభ్యులు పాల్గొన్నారు.



కాళేశ్వరం సర్పంచ్‌కు సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి వసంతమోహన్ రెడ్డిని శ్రీరామ పట్టాభిషేకం బందం వారు గురువారం సన్మానించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. వారి వెంట కాళేశ్వరం దేవస్థానంలి మాజీ డైరెక్టర్ కొండ్ర యోగేష్ పాల్గొన్నారు.



ఓవర్ లోడ్... ట్రాక్టర్ బోల్తా

నవతెలంగాణ-గణపురం

ఐరన్ ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ గణపురం మత్తడి సమీపంలో మత్తడి కాలువలో గురువారం బోల్తా పడింది. డ్రైవర్ బొచ్చు దుర్గయ్య కథనం ప్రకారం... భూపాలపల్లి కలెక్టరేట్ లో పనులు చేయగా మిగిలిన ఐరన్‌ను ఒక ట్రాక్టర్ లో అధిక లోడ్ వేసుకొని ములుగు వెళ్తున్నాడు. ఈ క్రమంలో గణపురం మత్తడి సమీపం వద్ద ఓవర్ లోడ్ తో పక్కకు ఒరిగి ట్రాక్టర్ కింద పడింది. కాగా డ్రైవర్ దుర్గయ్య సురక్షితంగా బయటపడ్డాడు.



పోలీసుల విస్తృత తనిఖీలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గురువారం పోలీసులు విస్తతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్‌కె మస్తాన్ మాట్లాడుతూ తనిఖీల్లో భాగంగా అనుమానిత వాహనాలు, వాహనదారుల వివరాలను సేకరించినట్టు చెప్పారు. అనంతరం మండల ప్రజలకు 75వ గణతంత్ర దినోత్సవ వేడుక శుభాకాంక్షలు తెలిపారు.



డిపో మేనేజర్‌కు కృతజ్ఞతలు

నవతెలంగాణ-మహదేవపూర్

ఆర్టీసీ డిపో మేనేజర్ మంతనరాజు శేఖర్‌ను గురువారం మహదేవపూర్ మండలంలోని బెగ్లూర్ గ్రామ అయ్యప్ప గురు స్వాములు మహేష్, తిరుపతి, అనిల్, సంతోష్ మర్యాదపూర్వకంగా కలిసారు. శబరియాత్రకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎంజెల్, మెకానికల్ సూపర్వైజర్ రామ స్వామి, విబివో వేల్పుల చంద్ర మౌళి పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ



నవతెలంగాణ-హన్మకొండ

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గాంధీ నగర్ పిఎస్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బిఎల్ఓస్ బంక రాజలక్ష్మి, రాజేశ్వరి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగులు, స్థానిక ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తాను మాట్లాడుతూ ఓటు ప్రాముఖ్యత విలువలు తెలియజేశారు మరియు ఓటు నియోజకవర్గ అభివద్ధికి, రాష్ట్ర అభివద్ధికి ,దేశాన్ని ఏలే నాయకుని కూడా నిర్ణయించే హక్కు ఒక ఓటుకున్నానన్నారు అలాంటి ఓటు హక్కు కల్పించిన రాజ్యాంగాన్ని రచించిన బి.ఆర్.అంబేద్కర్ గారిని ఈ సందర్భంగా గుర్తు చేశారు మరియు ప్రతి ఒక్కరు న్యాయబద్ధంగా చట్టబద్ధంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు హక్కును వినియోగించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాత జువెలరీ షాప్ ఓనర్ రాజేష్ ,రమేష్ ఆరోగ్య సెంటర్ ఉద్యోగస్తులు ,స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు

మొక్కులు తీర్చిన దేవతలకు పట్టువస్త్రాలు



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ముగ్దుంపురం గ్రామంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు ఎంపీటీసీ స్వరూప ఓదయ్య, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకుల ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ నాయకులు కోరిన మొక్కులు తీర్చిన గ్రామ దేవతలకు పట్టు వస్త్రాలతో, పసుపు కుం కుమలతో, గాజులతో, పూలతో దేవతలను అలంకరించి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు పథకాల మేనిఫెస్టో ప్రతులను ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెలదండి భారతి మధు, కోల మధులత, నాంపల్లి రజిత, కుండె విజయ, కోల అనసూర్య, కోల మౌనిక, మామిడాల రమ, పంతంగి రమ, బైరగోని వెంకటలక్ష్మి, తాడేం సరోజన, అల్లి కల్పన, కోల వసంత, పైడిపల్లి బావని, కొల సమ్మక్క, అమృత, ఇస్లావత్ రమ, ఇస్లావత్ నారమ్మ పాల్గొన్నారు.

ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యం











నవతెలంగాణ-హసన్ పర్తి

ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమని శివాని డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తాళ్లపెల్లి స్వామి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని శివాని డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల ప్రతిజ్ఞను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ తాళ్లపల్లి స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగంను పరిరక్షించడానికి సమాజంలో ఉన్న యువతీ యువకులు ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సురేష్ మాట్లాడుతూ అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోని దేశ అభ్యున్నతికి అభివద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ సురేందర్ రెడ్డి వి.చంద్ర మోహన్, ఎం. రమేష్, ఏ.మురళి, టి. రాజుకుమార్, ఎస్. సంతోష్ రెడ్డి, జె. శివకుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సంజీవ్, ఎన్ఎస్ఎస్ పిఓ రవినాయక్, అధ్యక్షులు రమేష్ రెడ్డి, అశోక్, విష్ణువర్ధన్ రెడ్డి, జ్ఞానేశ్వర్, వి.స్వప్నలత, ఏ.ప్రశాంతి, నాన్ టీచింగ్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలెంటర్లు పాల్గొన్నారు.

పర్వతగిరి : 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు కోవాలని సర్పంచ్ పంజా మహేష్ అన్నారు. మండలంలోని గోపనపల్లిలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటు హక్కు ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ప్రజాస్వామ్య దేశంలో ఓటు కున్న విలువ ఎంతో కీలకమని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి దేశాన్ని అభివద్ధి పథం లోకి నేటి యువత ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సూర రమేష్, పంచాయతీ కార్యదర్శి సదానందం,మాజీ సర్పంచ్ బెల్లం వీరాస్వామి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

శాయంపేట : 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసిల్దార్ సుభాషిని అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు రెవెన్యూ సిబ్బంది, బిఎల్ఓలతో కలిసి తహసిల్దార్ సుభాషిని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శరత్కుమార్, ఏఆర్ఐ హుస్సేన్, ఏఎస్ఓ కుమారస్వామి, బిఎల్ఓలు రత్నమాల, జ్యోత్స్న, సదయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఐనవోలు : ఉడుత గూడెం ప్రాథమిక పాఠశాల లో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల నందు ఓటర్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చుంచుకాల లింగారావు, సర్పంచ్ బరిగెల ఆరోగ్యం, ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవి, కార్యదర్శి పి.దీపిక, అంగన్వాడి ఆయా బరిగెల రాధిక, ఆకులపల్లి రవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని వద్ధ ఓటర్లు గంగిశెట్టి శకుంతల (99), సట్ల కృష్ణయ్య గౌడ్ (80) తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గురువారం శాలువాలు కప్పి ఎంతో ఘనంగా సన్మానించారు. అనంతరం తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుల కనీస హక్కు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పరికి రత్నం, సంగి నరసయ్య, త్రికోవెల వైకుంఠం, రవి, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : నవ యువత ఓటు నవభారత నిర్మాణానికి తోడ్పాటు అని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హనుమకొండ కిషన్ పుర లోనీ చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ కాలేజ్ లో జరిగిన కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువతదే కాబట్టి దేశ అభివద్ధిలో యువతదే కీలక పాత్ర ఈ దేశాన్ని ప్రపంచంలో ముందుంచడానికి యువత ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య కాలేజ్ రిజిస్ట్రార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, దేశినీ సదానందం గౌడ్, కందగట్ల సత్యనారయణ, గాదె రాంబాబు, తీగల భరత్ గౌడ్, సుంకరి శ్రీరాం రెడ్డి, మదుచంద్ర యాదవ్, అరణ్య రెడ్డి, వెంకటరమణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మద్ది మేడారం జాతర వేలం పాటలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని నాగరాజుపల్లి గ్రామ శివారులోని ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరిగే మద్ది మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర వేలం పాటలు ఆలయ ప్రాంగణంలో మేనేజర్ బిక్షమాచారి, పర్యవేక్షణ అధికారి నందనం కవిత, నాగరాజుపల్లి సర్పంచ్ గోనె శ్రీదేవి, మద్ది మేడారం ట్రస్టు చైర్మన్ గాదే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రూ.65వేలకు కొబ్బరికాయల వేలం పాక కుమారస్వామి, రూ.40వేలకు కూల్ డ్రింక్స్ ఏరుకొండ వెంకటేశ్వర్లు, రూ.35 వేలకు కోళ్లవిక్రయాలు ఎద్దు అయిలయ్య, కొబ్బరి ముక్కలు ముప్పారపు సురేష్ రూ. 5800లకు దక్కించుకున్నారు. గత 50 ఏళ్లుగా మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను ఎంతో వైభవంగా పూజారులు నిర్వహిస్తున్నారు. ఇక్కడి దేవతలకు ఎంతో మహిమ ఉందని చుట్టుపక్కల మండలాల వారు వచ్చి అమ్మవార్లను దర్శించుకుని కోర్కెలు తీర్చుకుంటారని పూజారి దురిశెట్టి సమ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మద్ది మేడారం ట్రస్టు మాజీ చైర్మన్ చిట్యాల సీతారామరెడ్డి, ఉపేందర్ రెడ్డి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ బీఎల్వోలుగా అంగన్వాడీ టీచర్లు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని శాయంపేట, పత్తిపాక గ్రామాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు శ్వేత, స్వప్న ఓటర్ నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసినందుకు నేషనల్ ఓటర్ డే ను పురస్కరించుకొని గురువారం భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ కర్ణకంటి వెంకటేశ్వర్లు బెస్ట్ బిఎల్ఓ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉత్తమ బిఎల్ఓ ప్రశంసా పత్రాలను అందుకున్న శ్వేత, స్వప్న లను రెవెన్యూ అధికారులు, తోటి బిఎల్వోలు అభినందించారు.

ఎమ్మార్పీఎస్ సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 29న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన భవన్ లో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ (టీఎస్) కోర్ కమిటీ సభ్యుడు కేదాసి మోహన్ పిలుపునిచ్చారు. గురువారం కాశిబుగ్గలో వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కొమ్ముల బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేదాసి మోహన్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంతిమ లక్ష్యంగా పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ ఉద్యమానికి విద్యార్థులు, మేధావులు, మహిళలు, మాదిగ, మాదిగ ఉప కులాలు, ప్రజా సంఘాలు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చింత జోసెఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేదాసి ప్రేమ్ సాగర్, మిద్దెపాక చిన్న మోహన్ పాల్గొన్నారు.

బీఎస్ఎస్ న్యాయ సలహాదారునిగా పరుశరాములు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బిసి సంక్షేమ సంఘం గ్రేటర్ వరంగల్ న్యాయ సలహాదారులుగా ప్రముఖ సామాజిక వేత్త న్యాయవాదులు మండల పరశురాములును నియమిస్తూ సంఘం అర్బన్ వరంగల్ అధ్యక్షులు అప్పరాజు రాజు గురువారం ఉత్తర్వులు జారీ చేసారు.

ఏసీపీ పింగళి నరేష్‌రెడ్డిని వరించిన ఇండియన్ పోలీస్ మెడల్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ముక్కుసూటితనం ఆయన నైజం..నేరస్తులకు ఆయన పేరే సింహ స్వప్నం. దగ్గర ఉండి మరీ మిస్టరీలను ఛేదించడం. సిబ్బందిని క్రమశిక్షణ బాటలో నడిపించడం. సమస్య అంటూ తన దగ్గరకు వచ్చే సామాన్యులకు స్వాంతన అవ్వడం. ఇవన్నీ కలిసాయంటే ఆయనే అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పింగళి నరేష్ రెడ్డి. ఎక్కడ పనిచేసినా తన పనితీరుతో అటు పోలీస్ శాఖలోనూ ఇటు సామాన్య ప్రజల గుండెల్లోనూ సుస్థిర స్థానం సంపాదించుకున్నారు ఆయన. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో పింగళి పురుషోత్తం రెడ్డి – వసుమతి దంపతులకు జన్మించారు నరేష్ రెడ్డి. అందరికీ ఒక్క అమ్మా, నాన్న ప్రేమ దొరికితే.. తాను పింగళి సుదర్శన్ రెడ్డి– పద్మావతి దంపతులకు దత్తపుత్రుడై ఇద్దరు అమ్మల, ఇద్దరు నాన్నల ప్రేమను అందిపుచ్చుకున్నారు. ప్రాథమిక, ఉన్నతవిద్యలను వంగపల్లి,జమ్మికుంట హనుమ కొండలలో పూర్తిచేసారు. సమాజంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకోవాలని పోలీస్‌శాఖపై మక్కువతో 1991 జూలై 15న సబ్ ఇన్ స్పెక్టర్ గా ఎంపికయ్యారు పింగళి నరేష రెడ్డి. 993లో హైదరాబాద్ వాస్తవ్యురాలు వీణని వివాహమాడారు నరేష్‌రెడ్డి. ఈదంపతులకు ఇద్దరు సంతానం. కుమార్తె నివేదిత, కుమారుడు ఆకాష్ ఆణిముత్యాల లాంటి ఇద్దరు పిల్లలు ఉన్నారు. తల్లిదండ్రులకు తగ్గ తనయులుగా పేరు తెచ్చుకున్నారు పిల్లలు. కుమార్తె నివేదిత హైదరాబాదులో డాక్టర్‌గా సేవలందిస్తుండగా.. కుమారుడు ఆశిష్ యుఎస్‌లోఎంఎస్ చేస్తున్నారు. సమాజ సేవలోనూ ముందున్న పింగళి కుటుంబం. వ్యవసాయ కుటుంబ నేపథ్యం కలిగిన పింగళి కుటుంబం సమాజ సేవలోనూ.. రాజకీయంగానూ.. ఎప్పుడూ ముందే ఉంటుంది.. పింగళి నరేష్ రెడ్డి తండ్రి 25 సంవత్సరాల పాటు సర్పంచ్ గా తన ఊరికి సేవలందించారు.. పింగళి బ్రదర్స్ క్రీడలను ప్రోత్సహిస్తూ.. యువతను ముందుకు నడిపించారు. పింగళి రమేష్ రెడ్డి, పింగళి సురేష్ రెడ్డి, పింగళి నరేష్‌రెడ్డిలు క్రీడల పట్ల ఎంతో మక్కువతో క్రికెట్, అథ్లెటిక్స్ లో రాణించారు. పింగళి నరేష్ రెడ్డి పనిచేసిన చోటల్లా క్రీడలను ప్రోత్సహించి.. క్రీడాకారులకు అండగా నిలిచారు.

ప్రస్థానం

పోలీస్ ట్రెనింగ్ పూర్తి చేసుకున్న అనంతరం ఖమ్మం జిల్లా కొనిజర్ల మండల ఎస్సైగా మొదటి పోస్టింగ్ పొందారు పింగళి నరేష్ రెడ్డి. అప్పటికే కొనిజర్ల మండలంలో రాజకీయ కక్షలు పురివిప్పుకొని హత్యలు ప్రతీకార హత్యలతో అట్టుడుకుతోంది. అలాంటి ఫ్యాక్షన్ పరిస్థితుల్లో మొదటి పోస్టింగ్ పొందిన పింగళి నరేష్‌రెడ్డి తనదైన శైలిలో సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసి శాంతి భద్రతల పరిరక్షణకు బాటలు వేశారు. ఆయన వచ్చిన అనతికాలంలోనే మండలంలో మళ్లీ సామాన్య పరిస్థితులు ఏర్పడి శాంతి భద్రతలు అదుపులోకి తీసుకురావడానికి ఆయన చేసిన కషి ఎనలేనిదని ఆ మండల ప్రజలు ఇప్పటికీ చెప్పుకుంటారు.మణుగూరు, మోతుగూడెం, ఇల్లందు ప్రాంతాలలో నరేష్ రెడ్డి పనిచేసిన సమయంలో మావోయిస్టు కార్యకలాపాలుజోరుగా సాగుతుండేవి. ఇన్ ఫార్మర్ల నెపంతో సామాన్యులను నక్సల్స్‌మట్టు పెడుతుండడం, సామాన్య ప్రజా జీవనానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండడంతో అప్పట్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు జిల్లా పోలీస్‌శాఖలోనే మార్పులు తీసుకొచ్చాయి. అన్నలు అడవి బాట వదిలి జనజీవన స్రవంతిలో కలిసేలా నరేష్‌రెడ్డి చేసిన కృషి అభినందనీయం. అశ్వరావుపేటలో పనిచేస్తున్న సమయంలో.. ఆ ప్రాంతంలో గిరిజన–గిరిజనేతర వర్గాలుగా విడిపోయి ప్రజలు సమస్యలు ఎదుర్కొంటుండగా ఆ ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ ను చక్కదిద్దడంలో , స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారంలో నరేష్ రెడ్డి చూపిన ప్రతిభ స్థానికులను ఆకట్టుకోవడమే కాకుండా పోలీస్ అధికారుల అభినందనలు సైతం అందుకుంది. ఇక ఖమ్మం వన్‌టౌన్, త్రీ టౌన్, మధిర, సత్తుపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్ ప్రాంతాల్లో నరేష్ రెడ్డి పనిచేసిన కాలంలో రౌడీయిజాన్ని కూకటి వేళ్లతో పెకిలించారు. సామాన్య ప్రజలపై దౌర్జన్యం చేసే ఆకు రౌడీల తాటతీస్తూ ..చండశాసనుడిగా పేరుగాంచారు. యువతులను, మహిళలను వేధించే ఆకతాయిల పనిబట్టారు.. ఈవ్ టీజింగ్ చేయాలంటే .. నరేష్ రెడ్డి పే రు చెబితే వణికి పోయేలా కట్టడి చేశారు. సీఐగా మహబూబాబాద్ లో పనిచేస్తున్న సమయంలో తెలంగాణఉద్యమం ఎగిసిపడుతోంది.. స్వరాష్ట్రం సాధించాలని సకల జనులు సమ్మె బాట పట్టగా.. ఉద్యమ సమయంలోను తన విధి నిర్వహణలో ఎక్కడ తొనకకుండా తన విధులు నిర్వర్తించారు నరేష్‌రెడ్డి. ఖమ్మం ట్రాఫిక్ సిఐగా నరేష్‌రెడ్డి పనిచేసిన కాలంలో.. ఎన్నో నూతన మార్పులకు శ్రీకారం చుట్టారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఆయన తీసుకున్న చర్యలు స్ఫూర్తిదాయకం.. సీసీ కెమెరాల ఏర్పాటు, డ్రంక్ అండ్‌డ్రైవ్ నిరంతర తనిఖీలు, వివిధ వర్గాలకు అవగాహన కార్యక్రమాలు.. యూటర్న్‌లు, ఫ్రీ లెఫ్ట్‌లు ఏర్పాటుచేసి ఖమ్మంను ట్రాఫిక్ ఫ్రీ జోన్ గా మార్చేందుకు ఆయన చేసిన కృషి ఎనలేనిది.

బేగంపేట ఏసిపిగా పనిచేస్తున్న కాలంలో...

కరోనా విస్తృత రూపం దాల్చడంతో.. ఎంతో మంది రోగులు గాంధీ ఆసుపత్రిలో సేవల కోసం వస్తుండడంతో.. కరోనాను సైతం లెక్కచేయకుండా.. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం ఆయన చూపిన తెగువ, ధైర్యం ప్రతిఒక్కరికి ఆదర్శం. బస్సులు, ట్రైన్లు రద్దు అయిపోయి సామాన్య ప్రజలు తమ సొంత ఊర్లకు వెళ్లేందుకు నానా తంటాలు పడుతుండగా .. వలస కార్మికులకు అండగా నిలిచారు నరేష్ రెడ్డి. వారిని తమ సొంత ఊర్లకు తరలించడంలో ఆయన ఎంతో కషి చేశారు. సీఐడీ ఇంటిలిజెన్స్, హ్యూమన్ రైట్స్ లలో పనిచేసిన కాలంలోనూ నరేష్ రెడ్డి ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారు. పోలీస్‌శాఖలో నిజాయితీ, నిబద్ధత, సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు పింగళి నరేష్‌రెడ్డి. ఆయన దర్యాప్తు చేపట్టిన మర్డర్, రేప్ కేసులలో 15 కేసుల్లో ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్షలు విధించాయి న్యాయస్థానాలు.

పనితీరుకు ప్రత్యేక నిదర్శనాలు

1999 లో - సేవా పతకం, 2010 లో - ఉత్తమ సేవా పతకం, 2019లో–మహోన్నత సేవా పతకం, 2024.- ఇండియన్ పోలీస్ మెడల్ ను సాధించారు. ఇంకా ఎన్నో రివార్డులు, అవార్డులు ఆయన సొంతం. పని చేసిన చోటల్లా.. తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకోవడమే కాకుండా.. పోలీస్ శాఖ ప్రతిష్టను ఇనుమడింపజేశారు నరేష్ రెడ్డి... అధికారంలో ఏ పార్టీ ఉన్నా.. తాను ఎక్కడ పని చేసినా... రాజకీయాలకు అతీతంగానే.. తాను విధులు నిర్వర్తిస్తూ.. వివాద రహితుడిగా పేరు తెచ్చుకున్న. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పింగళి నరేష్ రెడ్డికి ఆయన చేసిన సేవలకు గాను నేడు ఇండియన్ పోలీస్ మెడల్ అందుకోవడం అందరికీ గర్వకరణం. హ్యాట్సాఫ్ టు ఎసిపి పింగళి నరేష్ రెడ్డి..!

రాష్ట్ర రాజధానికి తరలిన కాంగ్రెస్ నాయకులు









నవతెలంగాణ-శాయంపేట

హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ బూతు లెవెల్ సమావేశానికి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న శిక్షణ శిబిరానికి శాయంపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం 30 మంది మండల నాయకులు తరలి వెళ్లారు. వీరిలో ఎంపిటిసి గజ్జి ఐలయ్య, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ కుక్కల బిక్షపతి, నాయకులు దుబాసి కష్ణమూర్తి, డిటి రెడ్డి, చిందం రవి, నిమ్మల రమేష్, వలి హైదర్, కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి రాష్ట్ర స్థాయి బూత్ కమిటీ సమావేశానికి వెళ్ళే బస్సులను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్ ఖాన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సదస్సుకు బూత్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్పొరేటర్లు బయలు దేరడం జరిగింది.

దామెర : హైదరాబాదులో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ సమావేశానికి మండలం నుండి అన్ని గ్రామాల నుండి బూత్ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు మరియు ముఖ్య నేతలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. దామెర మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దురిశెట్టి బిక్షపతి, సీనియర్ నాయకులు పోచయ్య, దామెర శంకర్, పుచ్చకాయల లింగారెడ్డి, రవీందర్ ,ఆకునూరి రమేష్, దండు విజేందర్, కిన్నెర కోటి, సుప్పరి రాజేష్ తదితరులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

కాశిబుగ్గ : హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం లో గురువారం జరిగిన తెలంగాణ కాంగ్రెస్ బూత్ లెవెల్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. హైదరాబాదుకు తరలి వెళుతున్న వాహనాలను ఓసిటీ లోని మంత్రి కొండా సురేఖ క్యాంపు కార్యాలయం వద్ద నల్గొండ రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల ప్రకాష్, చిలువేరు శ్రీనివాస్, దాసరి రాజేష్, బత్తుల వినోద్, బోట్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : గురువారం హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి బూత్ లెవెల్ లీడర్ కన్వెన్షన్ సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లగా కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. తరలివెళ్లినవారిలో నాయకులు మెట్టుపల్లి రమేష్, జనగాం రమేష్, అచ్చ నాగరాజు, ఎంపిటిసి చిదిరాల రజితరాజు, మడత కేశవులు, ఆగపాటి రాజు, గుండేటి రాజేష్, మెట్టుపల్లి భాస్కర్, బాషిపాక సదయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : హైదరాబాద్ లో గురువారం జరిగిన బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లాఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు తదితర నాయకులతో కలిసి తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో ఎంపిటిసిలు బోట్లమహేంద్ర, లావుడియా సరోజన, నాయకులు సావిత్రి, వంగాల రవీందర్ మాసాని యాకూబ్, జిల్లా కనకయ్య ఉప సర్పంచ్ యుగంధర్, ఏనుగల్ నుండి తొర్రి పద్మ, తొర్రి కుమారస్వామి, ధోనీ సంపత్, భాస్కర్, రామారావు, మహేష్ బాబు, సురేందర్, రంజిత్ తదితరులు ఉన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే టీఎన్జీవోస్ ధ్యేయం : గజ్జెల రాంకిషన్



నవతెలంగాణ-మట్టెవాడ

ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా టీఎన్జీవోస్ యూనియన్ పనిచేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్ అన్నారు. టీఎన్జీవోస్ వరంగల్ సిటీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకొన్నారు. వరంగల్ సిటీ యూనిట్ అధ్యక్షులుగా వెలిశాల రాజు, కార్యదర్శిగా మధుచంద్ర, ట్రెజరర్‌గా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రాజేష్, రమేష్, మురళి, కష్ణవేణి, రజిత, జాయింట్ సెక్రటరీలుగా ఆనందం, సుజాన, స్వప్న, స్రవంతి, శ్రీకళ, అనిల్, రమేష్, కష్ణవేణి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రమేష్, వాణి, నవత, పబ్లిసిటీ సెక్రెటరీ గా కుమారస్వామి, ప్రవీణ్, భరత్ ఈసీ మెంబర్లుగా రేణుక, నిత్య, జయ, విమల, అన్నమ్మ, సతీష్, సారిక, శ్రవణ్, సుచరిత లు ఏకగ్రీవంగా ప్రకటించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వరంగల్ సిటీ యూనిట్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన అధ్యక్షులు మాట్లాడుతూ టీఎన్జీవోస్ సభ్యత్వాన్ని ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి తీసుకోవాలని తద్వారా టీఎన్జీవోస్ సంఘం బలోపేతానికి కషి చేయాలని అన్నారు. అదేవిధంగా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించి, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు హేమానాయక్, ఉపాధ్యక్షులు వంశీ, గద్దల రాజు, సంయుక్త కార్యదర్శి దుర్గారావు, పాలకుర్తి మధు, ఇంద్రసేనారెడ్డి, చల్లా శ్రీ జ్యోతి, రమాదేవి, ఎంజీఎం యూనిట్ అధ్యక్ష కార్యదర్శుల రవికుమార్, రవీందర్, నాగేశ్వరరావు నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రమీలావతి, తిరుమల, రాజేశ్వరి జిల్లా నాయకులు రాజేష్, శ్రీకాంత్, భాను మరియు నగరంలోని అన్ని ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.